Crime Mirror
QR Code
https://epaper.crimemirror.com/

# క్రైమ్ మిర్రర్ ®
Voice of Anti Corruption

హైదరాబాద్
5-11-2024
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:13
సంచిక: 360

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD




## 8న యాదాద్రిలో సిఎం రేవంత్ పూజలు

### అదేరోజు మూసీ పరివాహకంలో పాదయాత్ర

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** ఈ నెల 8న తన పుట్టినరోజు సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి యాదాద్రి క్షేత్రంలో పూజలు చేయనున్నారు. అదే రోజు మూసీ పరివాహక ప్రాంతాల్లో పాదయాత్ర చేసే అవకాశం ఉంది.

మిగతా 2లో



## ఏపీలో పెరగనున్న విద్యుత్ ఛార్జీలు

## సమగ్ర కుటుంబ సర్వేకు రంగం సిద్ధం

సాయంత్ర వేళ టీచర్లకు బాధ్యతలు

స్పష్టమైన ఆదేశాలు ఇచ్చిన ప్రభుత్వం





# నేడే అమెరికా అధ్యక్ష ఎన్నికలు

### ట్రంప్, కమలా హారిస్ మధ్య పోటాపోటీ

### గెలుపోటములపై స్వల్ప తేడా అంటున్న విశ్లేషకులు



### న్యూయార్క్ రాష్ట్రంలో బెంగాలీలోనూ బ్యాలెట్

న్యూయార్క్,నవంబర్4(ఆర్ఎన్ఎ): ఇప్పుడు అందరి దృష్టి అమెరికా అధ్యక్ష ఎన్నికలపైనే ఉంది. నవంబర్ 5న అంటే మంగళవారమే ఓటింగ్ జరుగగనుంది. అధ్యక్ష ఎన్నికలు తుది దశకు చేరుకోగానే ఇప్పుడు అందరి దృష్టి స్వింగ్ స్టేట్స్ పైనే ఉన్నాయి. అమెరికా ఎన్నికల ఫలితాలను మూడు రకాల రాష్ట్రాలు నిర్ణయిస్తాయి.

- మిగతా 2వ పేజీలో



## పెండింగ్ బిల్లుల కోసం

# చలో హైదరాబాద్

ఎక్కడిక్కడే మాజీ సర్పంచ్‌ల అరెస్ట్

మద్దతుగా బిఆర్ఎస్ నేతల ఆందోళన

హరీష్ రావు తదితరుల అరెస్ట్

అరెస్ట్‌లను ఖండించిన కెటిఆర్ తదితరులు

- మిగతా 3వ పేజీలో

**పెండింగ్ బిల్లులు విడుదల చేయాలంటూ తెలంగాణలో మాజీ సర్పంచులు పోరుబాట పట్టారు. సీఎం రేవంత్‌రెడ్డికి వినతి పత్రం ఇచ్చేందుకు హైదరాబాద్ చేరుకుని ఓ హోటల్‌లో సమావేశమయ్యారు. అనంతరం హోటల్ బయటకు వచ్చిన వారిని పోలీసులు అరెస్టు చేశారు. ఛలో హైదరాబాద్‌కు పిలుపునిచ్చారు.**

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** మరోవైపు రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు చేపట్టిన వారిని ఎక్కడికక్కడ పోలీసులు అరెస్ట్ చేశారు. తమ సమస్యలపై సీఎం రేవంత్ రెడ్డి ఇంటికి వెళ్లి వినతి పత్రం ఇవ్వనున్నామని ప్రకటించారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా మాజీ సర్పంచులను పోలీసులు ఎక్కడికక్కడ అరెస్టులు చేసారు. హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని ఓ హోటల్‌లో సమావేశమైన మాజీ సర్పంచులను అదుపులోకి తీసుకున్నారు. దీంతో రోడ్డుపై బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్దపెట్టున నినాదాలు చేశారు. సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్, రాష్ట్ర ఉపాధ్యాక్షులు గుండి మధుసూదన్ రెడ్డి, రేపాక నాగయ్య, గుర్రాలదండి ఆంజనేయులు, దుంప ఆంజనేయులుతోపాటు పలువురు మాజీ సర్పంచులను అరెస్టు చేసి వివిధ పోలీస్ స్టేషన్లకు తరలించారు. ఈ సందర్భంగా ధరాకు మద్దుతగా వచ్చిన మాజీ మంత్రి హరీశ్ రావును అరెస్ట్ చేశారు పోలీసులు.

## ఉత్తరాఖండ్‌లో ఘోరం

200 మీటర్ల లోయలో పడిన బస్సు

36 మంది దుర్మరణం.. నలుగురు విషమం

24 మందికి గాయాలు.. హెలికాప్టర్‌లో ఆస్పత్రికి

అధిక భారం వల్లే ప్రమాదం: పోలీసులు



మిగతా 2లో



## యాప్ ద్వారా ఇందిరమ్మ లబ్ధిదారుల ఎంపిక

### అర్హులైన పేదలందరికీ ఇళ్ల నిర్మాణం

### మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడి

**ఖమ్మం,(క్రైమ్ మిర్రర్):** ఇందిరమ్మ ఇళ్ల కోసం ప్రత్యేక యాప్‌ను రూపొందించామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. పార్టీలకు, కులాలకు అతీతంగా గ్రామ సభలు పెట్టి అర్హులైన పేదలకు ఇళ్లు నిర్మించే

మిగతా 2లో



## బంగ్లా చొరబాటుదారులకు జేఎంఎం, కాంగ్రెస్ మద్దతు

### బంగ్లా చొరబాటుదారులకు జేఎంఎం, కాంగ్రెస్ మద్దతు

### ఓట్ల కోసం ఝార?ండ్ వ్యాప్తంగా వారికి నివాసం కల్పిస్తున్నారు

### ఇలాగైతే ఆదివాసీలు తగ్గిపోతారు

### ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోదీ ఫైర్

గర్వా, నవంబరు 4: ఝార?ండ్‌లోని హేమంత్ సోరెన్ ప్రభుత్వం రాష్ట్రమంతటా బంగ్లాదేశ్ చొరబాటుదారులకు నివాసం కల్పిస్తోందని ప్రధాని మోదీ ఆరోపించారు. వారికి పాలక కూటమి జేఎంఎం-కాంగ్రెస-ఆర్‌జేడీ పార్టీలు అండగా ఉన్నాయన్నారు.

మిగతా 2లో

## ఆదాయం పెంపుపై దృష్టి పెట్టండి

### గృహ నిర్మాణ, పురపాలక శాఖల ద్వారా ప్లాట్లు, ఫ్లాట్ల బహిరంగ వేలం ప్రారంభించండి

### రీసోర్స్ మొబిలైజేషన్ సబ్‌కమిటీ భేటీలో డిప్యూటీ సీఎం భట్టి ఆదేశాలు

### జాయింట్ వెంచర్ల న్యాయ వివాదాల పరిష్కారానికి ప్రత్యేక కమిటీ ఏర్పాటు

హైదరాబాద్: సామాన్య ప్రజలపై ఎలాంటి భారం పడకుండా ప్రభుత్వ ఆదాయాన్ని పెంచే మార్గాలపై దృష్టి సారించాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు.





## బంగ్లా చొరబాటుదారులకు జేఎంఎం, కాంగ్రెస్ మద్దతు

ప్రచారంలో భాగంగా సోమవారం ఆయన గర్వా, చాయిబాసాల్లో జరిగిన ర్యాలీల్లో ప్రసంగించారు. 'బుజ్జగింపులు పతాకస్థాయికి చేరాయి. ఈ మూడు పార్టీలూ సామాజిక సామరస్యాన్ని నాశనం చేస్తున్నాయి. చొరబాటుదార్ల ఓట్ల కోసం వారికి రాష్ట్రవ్యాప్తంగా నివాసం కల్పిస్తున్నారు. పాఠశాలల్లో సరస్వతీ వందనాన్నే అనుమతించడం లేదంటే ఎంత ప్రమాదకర పరిస్థితో ఊహించండి. పండుగల సందర్భంగా రాళ్ల దాడులు చేస్తున్నారు. ఇది చూసి అమ్మవారి వేడుకలు ఆపేస్తున్నారు. కర్ఫ్యూ విధిస్తున్నారు. చొరబాట్ల వ్యవహారం కోర్టుకెళ్తే.. అధికార యంత్రాంగం అదేమీ లేదని చెబుతోంది. ప్రభుత్వ యంత్రాంగంలోకి కూడా వారు చొరబడ్డారు. ప్రజల రోటీ, బేటీ, మాటీలను తీసుకెళ్లిపోతున్నారు. ఈ మూడు పార్టీల చెడు విధానాల వల్ల ఆదివాసీ జనాభా తగ్గిపోతుంది. నకిలీ సర్టిఫికెట్లతో చొరబాటుదారులకు అవకాశాలిస్తూ గిరిజనుల గుర్తింపు, గౌరవం, ఉనికినే హేమంత్ సర్కారు ప్రశ్నార్థకం చేసింది. చొరబాటుదార్లు మీ బిడ్డలను తీసుకెళ్లిపోతున్నారు. భూములు కబ్జా చేస్తున్నారు. మీ ఆహారాన్ని తస్కరిస్తున్నారు. జార?ండ్ జనసంఖ్యలో మార్పులకు పెద్దఎత్తున ప్రయత్నాలు జరుగుతున్నాయి. బీజేపీకి అధికారమిస్తే.. చొరబాటుదార్లు కబ్జాచేసిన భూమిని తిరిగి తీసుకునేందుకు కఠిన చట్టం తెస్తాం' అని ప్రకటించారు. గిరిజనుల రిజర్వేషన్‌ను కాంగ్రెస్ గుంజుకుంటుందని హెచ్చరించారు. దానిని తన ఓటుబ్యాంకైన ముస్లింలకు ఇస్తుందని చెప్పారు. గిరిజనులను గౌరవించే పార్టీ బీజేపీయేనని.. పలు రాష్ట్రాల్లో సీఎంలు, గవర్నర్లుగా నియమించిందని గుర్తుచేశారు.

# సమగ్ర కుటుంబ సర్వేకు రంగం సిద్ధం

**హైదరాబాద్,(క్రైమ్ మిర్రర్):** తెలంగాణలో సమగ్ర కుటుంబ సర్వేకు రంగం సిద్ధమయ్యింది. రోజూ ట్వీట్ల మీద ట్వీట్లు వదులుతున్న బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ గతంలో చేపట్టిన సర్వేకు సంధించి ట్వీట్ను వదలడంలేదు. ప్రభుత్వం కూడా అది ఏమయ్యిందో చెప్పడం లేదు. మొత్తంగా కాంగ్రెస్ అనుకున్న విధంగా బిసి గణనతో పాటు కుటుంబ సర్వే గణన నవంబర్ 6 నుంచి తెలంగాణ వ్యాప్తంగా మొదలుకానుంది. అయితే ఈ సమగ్ర కుటుంబ సర్వే ఎవరు చేస్తారు, ఎలా చేస్తారు అనే దానిపై రాష్ట్ర ప్రభుత్వం స్పష్టతను ఇచ్చింది. స్కూలు టైమింగ్స్ పూర్తయ్యాక ఉపాధ్యాయులు రోజుకు 5 నుంచి 7 ఇళ్లల్లో సమగ్ర సర్వే చేపడాతరని డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క తెలిపారు. ప్రతి ఇంటి నుంచి వివరాలు సేకరించడం పై జిల్లాల కలెక్టర్లు, మంత్రులతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఇప్పటికే దిశా నిర్దేశం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కులగణనను సమర్థవంతంగా నిర్వహించాలని భావిస్తోంది. దేశానికి ఆదర్శంగా తమసర్వే ఉంటుందని ప్రకటించారు. ఇప్పటికే పలుమార్లు మంత్రులు, ఉన్నతాధికారు లతో భట్టి విక్రమార్క సమీక్షలు నిర్వహించారు. సమగ్ర ఇంటింటి సర్వే పై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వరుస రివ్యూలు చేసారు. కులగణన కోసం స్కూల్ టైమింగ్ ముగిసిన తరువాత ఉపాధ్యాయుల సేవలను వినియోగించుకోవాలని కలెక్టర్లను భట్టి విక్రమార్క ఆదేశించారు. పాఠశాల సమయం ముగిసిన తరువాత ఒక్కో ఉపాధ్యాయుడు రోజుకు 5 నుంచి 7 ఇళ్లలో వివరాలను సేకరించేలా ప్లాన్ చేయాలని సూచించారు. వారి విధులకు భంగం వాటిల్లకుండా, పిల్లలపై ప్రభావం పడకుండా ఈ నిర్ణయం తీసుకున్నారు. సమగ్ర సర్వేలో పాల్గొనే ఎన్యుమరేటర్లు, సూపర్ వైజర్లకు తగిన వేతనం ఇస్తామన్నారు. వారు ప్రజల ఇంటికి వెళ్లి అడగాల్సిన 50 ప్రశ్నలపై అవగాహన కల్పించాలని సూచించారు. ముఖ్యంగా సూపర్ వైజర్లతో రివ్యూ మీటింగ్ నిర్వహించి తగిన సూచనలు చేయాలన్నారు. ఇవన్నీ ప్రాతిపదికన నవంబర్ 6 నుంచి తెలంగాణ వ్యాప్తంగా సమగ్ర కుటుంబ సర్వే మొదలవుతుంది. గతంలో కేసీఆర్ హయాంలో తెలంగాణలో సమగ్ర కుటుంబసర్వే నిర్వహించారు. తాజాగా కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీ, కామారెడ్డిలో ఇచ్చిన డిక్లరేషన్ ప్రకారం ఇంటింటి సర్వే చేపడుతోందని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. ఒక్కో ఇంటికి వెళ్లి దాదాపు 50 ప్రశ్నలు అడిగి పూర్తి వివరాలు సేకరిస్తారు. దీన్ని సమగ్ర, సామాజిక, ఆర్థిక సర్వేగా పేర్కొంటున్నారు. క్షేత్రస్థాయిలో రెండు నుంచి మూడు వారాల్లో సర్వే పూర్తి చేస్తారు. ఆ వివరాలు వారం నుంచి పది రోజుల్లో కంప్యూటరీకరణ చేయనున్నారు.

## 8న యాదాద్రిలో సీఎం రేవంత్ పూజలు

(మొదటి పేజీ తరువాయి)

భువనగిరి నుంచి వలిగొండ వైపు పాదయాత్ర చేయనున్నారని సమాచారం. భువనగిరి, ఆలేరు నియోజకవర్గాల పైపులైన్లకు సీఎం శంకుస్థాపన చేయనున్నారు. మూసీ కోసం పాదయాత్రచేస్తానన్న సిఎం రేవంత్ ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టబోతున్నట్లు సమాచారం. ఇందులో భాగంగానే భువనగిరి, ఆలేరు నియోజకవర్గాల పైపులైన్లకు ఆయన శంకుస్థాపన చేయనున్నారు. మూసీ పరివాహక ప్రాంతాల్లోని రైతులు, ప్రజలను కలిసి వారి ఇబ్బందులను అడిగి తెలుసుకోనున్నారు. సీఎం పర్యటన క్రమంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య హెలిప్యాడ్, ఆలయ పరిసరాలను పరిశీలించారు. అనంతరం అధికారులకు పలు సూచనలు చేశారు. పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని నిర్దేశించారు. అటు, మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డితో ఉమ్మడి నల్గొండ జిల్లా కాంగ్రెస్ నేతలు సమావేశమయ్యారు. ఆయనతో ఎంపీలు, ఎమ్మెల్యేలు, పార్టీ నేతలు చర్చించారు.

## ఏపీలో పెరగనున్న విద్యుత్ ఛార్జీలు

(మొదటి పేజీ తరువాయి)

**అమరావతి,(క్రైమ్ మిర్రర్):** రాష్ట్ర ప్రజలపై విద్యుత్ ఛార్జీల భారం పడనుంది. వైసీపీ పాపాల ఎఫెక్ట్.. ఇప్పుడు ప్రజలపై పడనుంది. విద్యుత్ వినియోగదారుల నెత్తిన మళ్లీ ట్రూ అప్ ఛార్జీల పిడుగు పడనుంది. ఇంధన సర్దుబాటు ఛార్జీల కింద డిస్కమ్‌లు రూ. 11,826 కోట్ల ప్రతిపాదనలను ఈసీకి పంపాయి. 2023-24 సంవత్సరానికి సంబంధించి ఈఆర్‌సీకి ఈ ప్రతిపాదనలు పంపాయి డిస్కమ్‌లు. అయితే, డిస్కమ్‌ల ప్రతిపాదలను ఏపీఈఆర్‌సీ ఇప్పుడు బహిర్గతం చేసింది. ప్రతిపాదనలపై ఈ నెల 19వ తేదీ లోగా లిఖిత పూర్వక అభ్యంతరాలు తెలియజేయాలని ఈఆర్‌సీ కోరింది. ఇప్పటికే 2022-23 ఇంధన సర్దుబాటు పేరిట రూ. 6,200 కోట్లకు ఈఆర్‌సీ ఆమోదం తెలిపింది. అయితే, ఈ ప్రతిపాదనలపై వామపక్ష పార్టీలు, విద్యుత్ వినియోగదారుల సంఘాలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయి. ధరలు పెంచి ప్రజలపై మరింత భారం మోపడాన్ని తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని స్పష్టం చేస్తున్నారు.

## యాప్ ద్వారా ఇందిరమ్మ లబ్దిదారుల ఎంపిక

(మొదటి పేజీ తరువాయి)

కార్యక్రమం చేపట్టామని అన్నారు.మరో రెండు రోజుల్లో ఇందిరమ్మ ఇళ్ల పక్రియ మొదలవుతుందని చెప్పారు. ఖమ్మం రూరల్ మండలం దానావాయిగూడెంలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మీడియాతో మాట్లాడుతూ... ఈయాప్ ద్వారా ఇళ్ల నిర్మాణం పరిశీలన జరుగుతుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇళ్ల నిర్మాణం కోసం రూరల్‌లో రూ.71 వేలు , అర్బన్‌లో లక్షా యాబై వేలు రూపాయలు ఇస్తుందని తెలిపారు. మిగిలిన డబ్బులను రాష్ట్ర ప్రభుత్వం భరించి పేదవారి చిరకాల స్వప్నం నెరవేరుస్తుందని చెప్పారు. కేసీఆర్ ప్రభుత్వంలో పింక్ కలర్ చొక్కా వేసుకున్న వారికే స్కీంలు ఇచ్చారని.. వారు ఇంకా అదే భ్రమలో ఉన్నారని విమర్శించారు. గ్రామ సభలు పెట్టి మంత్రుల ద్వారా ఇళ్లను అప్రూవ్ చేస్తామని అన్నారు. ఈ ప్రభుత్వానికి పేదవారికి అండగా ఉండాలనే ఆలోచన ఉందని స్పష్టం చేశారు. అర్హులైన వారు ఏ పార్టీలో ఉన్నా వారికి ఇళ్లు ఇస్తామని చెప్పారు. కేసీఆర్ ప్రభుత్వంలో లక్షా యాబై వేల డబుల్ బెడ్ రూం ఇళ్లు కట్టామని బీఆర్ఎస్ నేతలు చెప్పారని అన్నారు. కేవలం 91 వేల ఇళ్లు మాత్రమే కట్టి అందులో మౌలిక వసతులు కల్పించలేదని ధ్వజమెత్తారు. తెలంగాణలో 63 వేల డబుల్ బెడ్ రూం ఇళ్లు వివిధ దశల్లో నిలిచి పోయాయని.. వాటిని కూడా యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హామీ ఇచ్చారు.

## ఉత్తరాఖండ్‌లో ఘోరం

(మొదటి పేజీ తరువాయి)

మర్చులా (ఉత్తరాఖండ్), నవంబరు 4: ఉత్తరాఖండ్‌లో ఘోర ప్రమాదం జరిగింది. 60 మందితో ప్రయాణిస్తున్న ఓ ప్రైవేటు బస్సు అదుపుతప్పి 200 మీటర్ల లోయలో పడిపోయింది. ఈ ప్రమాదంలో 36 మంది దుర్మరణం పాలవగా.. మిగిలిన వారంతా తీవ్రంగా గాయపడ్డారు. వారిలో నలుగురి పరిస్థితి విషమంగా ఉంది. మృతుల్లో చిన్నారులు, మహిళలు ఉన్నారు. ఉత్తరాఖండ్‌లోని అల్మోరా జిల్లాలో సోమవారం ఉదయం 8 గంటలకు ఈ ప్రమాదం చోటుచేసుకుంది. గర్వాల్ ప్రాంతంలోని పౌరి నుంచి ఆదివారం రాత్రి ఈ బస్సు 250 కిలోమీటర్ల దూరంలో ఉన్న కుమావున్‌లోని రామ్‌నగర్‌కు బయల్దేరింది. మరో 35 కి.మీ. ప్రయాణిస్తే గమ్యం చేరుకుంటుందనగా.. అల్మోరాలోని మర్చులా ప్రాంతంలో అదుపుతప్పి 200 మీటర్ల లోయలో పడిపోయింది. దీంతో ప్రయాణికులను బయటకు తీసేందుకు తీవ్రంగా శ్రమించాల్సి వచ్చింది. ఈ బస్సు సీటింగ్ సామర్థ్యం 43 మందే. కానీ.. ప్రమాద సమయంలో దీనిలో 60 మంది ఉన్నారు. ఓవర్‌లోడ్ కారణంగానే బస్సు అదుపుతప్పి లోయలో పడి ఉంటుందని పోలీసులు అనుమానిస్తున్నారు. క్షతగాత్రులను రామ్‌నగర్‌లోని ఆస్పత్రికి తరలించారు. తీవ్రంగా గాయపడిన నలుగురిలో ముగ్గురిని హెలికాప్టర్ ద్వారా రిషికేశ్‌లోని ఎయిమ్స్‌కు తరలించగా.. ఒకరిని హల్ద్వానీలోని సుశీలా తివారీ ఆస్పత్రికి పంపినట్టు అధికారులు తెలిపారు. ఈ ప్రమాదంలో మృతులు, క్షతగాత్రులను గుర్తించాల్సి ఉందని పేర్కొన్నారు.

**ఆర్థిక సాయం ప్రకటించిన ప్రధాని మోదీ**

ఈ ప్రమాద వార్త తనను తీవ్రంగా కలచివేసిందని రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ప్రధాని మోదీ, కేంద్ర హెూంమంత్రి అమిత్ షా, రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ కూడా ప్రమాదం పట్ల విచారం వ్యక్తం చేశారు. ప్రధాని మోదీ.. మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికీ రూ.2 లక్షలు, గాయపడిన వారికి రూ.50వేలు ఆర్థిక సాయం అందజేస్తామని ప్రకటించారు. ఉత్తరాఖండ్ సీఎం పుష్కర్ సింగ్ ధామి సహాయక చర్యలు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికీ రూ.4 లక్షలు, గాయపడిన వారికి రూ.1 లక్ష చొప్పున అందిస్తామని ప్రకటించారు. ఈ ఘటనపై ఉన్నతస్థాయి విచారణ జరిపించాలని అధికారులను ఆదేశించారు.

## నేడే అమెరికా అధ్యక్ష ఎన్నికలు

(మొదటి పేజీ తరువాయి)



వీటిని రెడ్, బ్లూ, స్వింగ్ స్టేట్స్ అంటారు. 1980 నుంచి రిపబ్లికన్స్ విజయం సాధిస్తున్న వాటిని రెడ్ స్టేట్స్ అంటారు. అలాగే 1992 నుంచి డెమోక్రాట్లకు అనుకూలంగా ఉన్న రాష్ట్రాలను బ్లూ స్టేట్స్ అంటారు. ఇక స్వింగ్ స్టేట్స్ లో రెండు పార్టీల మధ్య గెలుపోటములు దోబూచులాడుతాయని భావిస్తారు. ఈసారి ఎవరు గెలిచినా స్వల్ప మెజారిటీతోనే గెలువనున్నారు. ఎందుకంటే పోటీ చాలా తీవ్రంగా ఉన్నది. రాయిటర్స్, ఐపిఎస్ఓఎస్ పోల్ గత వారం అక్టోబర్ 29న ప్రచురించిన దాని ప్రకారం కమలా హారిస్ కే ఆధిక్యత ఉంది. సింగిల్ పర్సంటేజ్ ఆధిక్యతతో డెమోక్రట్లు ఉన్నారు. డెమోక్రాట్లు 44 శాతం, రిపబ్లికన్లు 43 శాతం మేరకు ఓట్లు పొందనున్నారని అంచనా. ఓ సర్వే ప్రకారం స్వింగ్ స్టేట్స్ అరిజోనా, జార్జియా, మిచిగాన్, నెవడా, నార్త్ కరోలినా, పెన్సిల్వేనియా, విస్కాన్సిన్ లలో రిపబ్లికన్ నామినికే మొగ్గు ఉంది. అమెరికాలో ప్రముఖ ఎన్నికల వ్యూహకర్త నేట్ సిల్వర్ తాజాగా తన అంచనాలను వెల్లడించారు. ట్రంప్-హారిస్‌ల మధ్య హోరాహోరీ పోరు తప్పదన్నారు. అయితే కొంచెం మొగ్గు మాత్రం రిపబ్లికన్ల వైపే ఉందని చెప్పారు. ఈమేరకు న్యూయార్క్ పోస్టు కథనం ప్రచురించింది. సిల్వర్ మోడల్ అంచనాల ప్రకారం ట్రంప్‌నకు ఎలక్టోరల్ కాలేజ్‌లో 51.5 శాతం ఓట్లు లభించే అవకాశం ఉన్నట్లు వెల్లడించారు. హారిస్ వైపు 48.1శాతం మంది మొగ్గు చూపుతున్నారన్నారు. ఈసందర్భంగా నేట్ సిల్వర్ మాట్లాడుతూ.. న్యూయార్క్ టైమ్స్ స్వింగ్ స్టేట్స్ పోల్స్ హారిస్‌కు సానుకూలంగా ఉన్నా.. అద్భుతంగా మాత్రం లేవు. అలానే మార్నింగ్ కన్‌స్టలెంట్‌వి ట్రంప్‌నకు మంచిగానే ఉన్నా.. అమోఘంగా లేవు. ఇది పూర్తిగా హోరాహోరీ పోరే అని విశ్లేషించారు. రిపబ్లికన్లకు పట్టున్న అయోవాలో ట్రంప్ వెనుకంజలో ఉన్నారంటూ సె÷-జలెర్ సర్వే శనివారం ప్రకటించడాన్ని నేట్ సిల్వర్ ప్రస్తావించారు. ఆ ఒక్క రాష్ట్రంతో అధ్యక్ష పదవి వచ్చే అవకాశం లేదన్నారు. ఆదివారం ఉదయం వరకు సిల్వర్ తాను చేపట్టిన నేషనల్ పోలింగ్ యావరేజ్‌ను విడుదల చేశారు. దీనిలో దేశవ్యాప్తంగా చూసుకొంటే హారిస్‌కు 48.5శాతం ఓట్లు రాగా.. ట్రంప్‌నకు 47.6శాతం ఓట్లు లభించాయి. కానీ, స్వింగ్‌స్టేట్స్ అయిన నార్త్ కరోలినా, పెన్సిల్వేనియా, నెవడా, జార్జియా, అరిజోనాల్లో ట్రంప్ స్వల్ప ఆధిక్యంలో ఉన్నట్లు పేర్కొన్నారు. హారిస్‌కు మిషిగన్, విస్కాన్సిన్‌లో ఆధిక్యం చూపుతు న్నట్లు పేర్కొన్నారు. ఇకపోతే అమెరికా అధ్యక్ష ఎన్నికలను ప్రపంచ దేశాలు ఆసక్తిగా గమనిస్తున్నాయి. ఇప్పటికే ముందస్తు ఓటింగ్ మొదలుకాగా.. నవంబర్ 5న పోలింగ్ జరగనుంది. ఓటర్లకు సౌలభ్యంగా ఉండేందుకు ఆయా రాష్ట్రాలు వివిధ భాషల్లో బ్యాలెట్‌లను అందుబాటులో ఉంచుతున్నాయి. ఈ క్రమంలో న్యూయార్క్ రాష్ట్రం ఇంగ్లిష్‌కు అదనంగా మరో ఐదు భాషల్లో వీటిని ముద్రించగా.. అందులో భారతీయ భాష 'బెంగాలీ' ఉండటం విశేషం. ఎన్నికల పక్రియలో ఇంగ్లిష్ కాకుండా మరో నాలుగు భాషలకు చోటు కల్పించారు. చైనీస్, స్పానిష్, కొరియన్, బెంగాలీ భాషల్లో బ్యాలెట్ అందుబాటులో ఉందని న్యూయార్క్ రాష్ట్ర ఎన్నికల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మైఖేల్ జే రియాన్ పేర్కొన్నారు. ఇక్కడ స్థిరపడిన వారికి ఇంగ్లిష్ తెలిసినప్పటికీ మాతృ భాషలో అందుబాటులో ఉండటం ఆయా ప్రాంతాల వారికి సంతోషకర అంశమన్నారు. అయితే, భారత్‌లో అనేక భాషలున్నప్పటికీ గతంలో కోర్టులో వేసిన ఓ దావా వల్ల ఎన్నికల పక్రియలో బెంగాలీకి చోటు లభించింది. ఎన్నికల నిర్వహణలో అనేక దేశాలు ఏకీకృత వ్యవస్థను అనుసరిస్తున్నప్పటికీ అమెరికా మాత్రం ఇందుకు భిన్నం. ప్రచార చట్టాలను ఫెడరల్ ఎలక్షన్ కమిషన్ పర్యవేక్షిస్తుండగా.. ఎన్నికల పక్రియను మాత్రం ఆయా రాష్ట్రాలు చూసుకుంటాయి. బ్యాలెట్ పేపర్ల ముద్రణ, పోలింగ్ సమయం, కౌంటింగ్ పక్రియకు ఆయా రాష్ట్రాలు ప్రత్యేక నిబంధనలను పాటిస్తాయి.

## ఆదాయం పెంపుపై దృష్టి పెట్టండి

రాష్ట్ర ప్రభుత్వ ఆదాయ వనరుల సమీకరణకు ఏర్పాటు చేసిన కేబినెట్ సబ్‌కమిటీ సోమవారం సచివాలయంలో భేటీ కాగా, సబ్‌కమిటీ సభ్యులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్‌బాబులతోపాటు అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గృహ నిర్మాణశాఖ ఆ్యధ్వర్యంలో ప్రైవేట్ సంస్థల భాగస్వామ్యంతో చేపట్టిన జాయింట్ వెంచర్లపై చర్చ జరిగింది. ఈ వెంచర్ల కోసం జరిగిన ఒప్పందాలను అమలు చేయకుండా కొందరు వ్యక్తులు కోర్టులకు వెళ్లి న్యాయ వివాదాలు సృష్టిస్తున్నారని అధికారులు సబ్‌కమిటీ దృష్టికి తీసుకొచ్చారు. దీంతో ఈ వివాదాల పరిష్కారానికి ఆర్థికశాఖ ప్రత్యేక ప్రధానకార్యదర్శి కె.రామకృష్ణారావు చైర్మన్‌గా పురపాలక, గృహ నిర్మాణ, న్యాయ శాఖ కార్యదర్శులతో కమిటీ ఏర్పాటు చేయాలని, ఈ కమిటీ సమావేశమై వారం రోజుల్లోగా సమస్యలను పరిష్కరించేలా ప్రణాళికలు రూపొందించాలని సబ్‌కమిటీ సూచించింది. మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న ప్లాట్ల బహిరంగ వేలం ప్రక్రియను కొనసాగించాలని, ముందుగా కొంత భాగంలోని భూములను వేలం వేసి రాష్ట్ర ప్రభుత్వానికి గరిష్ట ఆదాయం సమకూరేలా ముందుకెళ్లాలని సూచించింది. రాజీవ్ స్వగృహ ఆధ్వర్యంలో పెండింగ్‌లో ఉన్న ఫ్లాట్ల అమ్మకాల స్థితిగతులను సమీక్షించిన సబ్‌కమిటీ ఈ ఫ్లాట్ల అమ్మకాల ప్రక్రియకు ప్రణాళిక రూపొందించాలని కోరింది. ఈ సమావేశంలో చర్చించిన అంశాలను మినిట్స్ రూపంలో నమోదు చేయాలని, మరో వారంలో జరిగే సమావేశానికి యాక్షన్ టేకెన్ రిపోర్టుతో హాజరుకావాలని అధికారులను భట్టి ఆదేశించారు. ఎల్ఆర్ఎస్ ప్రక్రియ మందకొడిగా సాగుతుండడంపై సబ్‌కమిటీ అధికారులను ప్రశ్నించింది. అయితే, న్యాయ పరమైన ఇబ్బందులు రాకుండా జాగ్రత్తగా చేపడుతున్నందునే కొంత ఆలస్యం జరుగుతోందని అధికారులు సబ్‌కమిటీకి వివరించారు. జీరో కాలుష్యం ఉండాలిాలుష్య సమస్య కారణంగా తాము ఓఆర్ఆర్ బయటకు వెళ్లేందుకు కూడా ముందుకొస్తున్నట్టు పరిశ్రమల నిర్వాహకులు సబ్ కమిటీకి స్పష్టం చేసిన నేపథ్యంలో వారి విజ్ఞప్తులను పరిశీలించి ఓఆర్ఆర్ బయట పరిశ్రమలను ప్రోత్సహించాలని, హైదరాబాద్‌నగరంలో జీరో కాలుష్యం ఉండేలా చర్యలు తీసుకోవాలని పరిశ్రమల అధికారులను సబ్‌కమిటీ ఆదేశించింది. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంలో 5 ఎకరాల విస్తీర్ణంలో చిన్న, మధ్య తరహా పరిశ్రమలను ఏర్పాటు చేయడం ద్వారా ఇండస్ట్రియల్ పార్కులు నిర్మించాలని, తద్వారా గ్రామీణ ప్రాంత యువతకు ఉపాధి, ఆర్థిక చేయూత లభిస్తుందని సబ్‌కమిటీ సూచించింది.


GHMC
hmda Growing Global
TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com



SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments
GHMC, HMDA, DTCP, TS-bpass, Layout, Building Permissions
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

# ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి

## కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్): మెరుగైన ఫర్నిచర్, ల్యాబ్స్‌పై ఉపాధ్యాయులు దృష్టి పెట్టాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో నిష్ణాతులైన ఉపాధ్యాయులు ఉన్నారన్నారు. విద్యానగర్ జామై ఉస్మానియా పాఠశాలకు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి బెంచీలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రైవేటు బడులకు దీటుగా ప్రభుత్వ బడుల్లో సౌకర్యాలు పెరగాలన్నారు. సర్కారు బడుల అభివృద్ధికి సమాజమంతా బాధ్యత తీసుకోవాలని సూచించారు. కర్నాటక, తెలంగాణ, హిమాచల్ ప్రదేశ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వాల వైఫల్యం కనిపిస్తోందన్నారు దివాళకోరు, దగాకోరు రాజకీయాలు చేయడం కాంగ్రెస్‌కు అలవాటుగా మారిందన్నారు. అమలు కానీ హామీలు ఇవ్వడం కాంగ్రెస్‌కు అలవాటుగా మారిందని కిషన్ రెడ్డి చురకలంటించారు. ఇచ్చిన హామీలకే గతిలేదని, కొత్తగా మళ్లీ హామీలిస్తున్నారన్నారు. కర్నాటకలో హామీలు అమలు చేయలేక చేతులెత్తేశారని ఎద్దేవా చేశారు. తెలంగాణలో అనేక వాగ్దానాలతో కాంగ్రెస్ అధికారులోకి వచ్చిందని దుయ్యబట్టారు. డిక్లరేషన్, గ్యారంటీల పేరుతో గారడీ చేశారని కిషన్ రెడ్డి ధ్వజమెత్తారు.



# కార్తీక తొలి సోమవారం

## కిటకిటలాడిన శైవక్షేత్రాలు

హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్): కార్తీకమాసం తొలి సోమవారం కావడంతో శైవక్షేత్రాలు భక్తులతో కిటకిటలాడాయి. తెలంగాణలో వేములవాడ, కోటి లింగాల, కాళేశ్వరం, ధర్మపురి, బాసరలతోపాటు ప్రధానాలయాలకు తెల్లవారుజాము నుంచే భక్తులు భారీగా చేరుకుని ప్రత్యేక పూజలు చేశారు. పెద్దసంఖ్య లో కార్తిక దీపాలను వెలిగించారు. ఇక వేయి స్తంభాల గుడిలో భక్తులరద్దీ నెలకొంది. భక్తులు శివుడికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. అలాగే యాదగిరిగుట్ట లక్ష్మి నరసింహ స్వామివారి ఆలయానికి భక్తులు పోటెత్తారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. అలాగే ఏపిలో పంచారామ క్షేత్రాలకు భక్తులు పోటెత్తారు. శ్రీశైలం, శ్రీకాళహస్తి తదితర క్షేత్రాల్లో మహిళలు కార్తీక దీపాలు వెలిగించారు. పలు ఆలయాలతో పాటు, నదీతీరాల్లో భక్తుల సందడి కనిపించింది. పుణ్యస్నానాలు చేసి శివుడికి అభిషేకాలు నిర్వహించారు. యాదగిరిగుట్ట లక్ష్మీనృసింహుడి క్షేత్రంలో సోమావరం కూడా భారీగా భక్తులు తరలి వచ్చారు. కార్తీక మాసం సోమవారం కావడంతో ఇష్టదైవాలను దర్శించుకునేందుకు భక్తులు పెద్దసంఖ్యలో క్షేత్రానికి చేరుకున్నారు. సత్యనారాయస్వామి వ్రతాలు, ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన దీపారాధన స్థలాల్లో భక్తులతో రద్దీ నెలకొంది. కొండపైన గర్భాలయంలో పాంచనారసింహులతోపాటు శివాలయంలో పర్వతవర్ధిని సమేత రామలింగేశ్వరస్వామిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. కల్యాణోత్సవం, వ్రత మండపాలు, ఆలయ తిరువీధులు, శివాలయం, ప్రసాద విక్రయశాల, కొండకింద వ్రత మండపం, లక్ష్మీపుష్కరిణి, అన్నదాన సత్రం, కల్యాణ కట్ట తదితర ప్రాంగణాలు భక్తులతో రద్దీగా మారాయి.

# తెలంగాణ టెట్ నోటిఫికేషన్ విడుదల

హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్): తెలంగాణ టెట్ నోటిఫికేషన్ విడుదలైంది. పాఠశాల విద్యాశాఖ ఈమేరకు నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. నవంబర్ 5 వ తేదీ నుంచి 20వ తేదీ వరకు దరఖాస్తులు సమర్పించేందుకు అవకాశం కల్పించారు. వచ్చే ఏడాది జనవరి 1వ తేదీ నుంచి 20వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో పరీక్ష నిర్వహించనున్నారు. పూర్తి వివరాల కోసం రేపటి నుంచి వెబ్‌సైట్‌లో సంప్రదించవచ్చు. కాగా, ఈ ఏడాది మే 20వ తేదీ నుంచి జూన్ 2వ వరకు ఆన్‌లైన్‌లో టెట్ పరీక్షలు నిర్వహించి ఇప్పటికే ఫలితాలు విడుదల చేసిన సంగతి తెలిసిందే. కాగా ఈ ఏడాది ఇది రెండో నోటిఫికేషన్ కావడం గమనార్హం.

# మాజీ సర్పంచ్‌ల అరెస్ట్ అప్రజాస్వామికం

## అరెస్టు తీవ్రంగా ఖండించిన బండి సంజయ్



హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్): పెండింగ్ బిల్లుల కోసం ఆందోళన చేపట్టిన మాజీ సర్పంచులను అరెస్ట్ చేయడం దుర్మార్గమైన చర్య అని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అధికారంలోకి రాగానే పెండింగ్ బిల్లులన్నీ చెల్లిస్తామని చెప్పిన కాంగ్రెస్ మాట తప్పిందని విమర్శించారు. సమస్యను పరిష్కరించకుండా పోలీసులతో ఆందోళనలను అణదొక్కాలని చూడటం అవివేకమన్నారు. అరెస్ట్ చేసిన సర్పంచ్‌లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సర్పంచ్‌లు అప్పుల పాలవడానికి కారకులు భారాస, కాంగ్రెస్ పార్టీలేనన్నారు. అధికారంలోకి రాగానే పెండింగ్ బిల్లులన్నీ చెల్లిస్తామని చెప్పిన కాంగ్రెస్.. మాట తప్పిందని విమర్శించారు. ఏడాది కాలంగా పెండింగ్‌లో ఉన్న బిల్లులను ఇవ్వాలని విన్నవించినా చెల్లించకపోవడం సిగ్గుచేటన్నారు. సమస్యను పరిష్కరించకుండా పోలీసులతో అణగదొక్కాలని చూస్తారా? అని మండిపడ్డారు. కాంగ్రెస్, భారాస పార్టీలకు మాజీ సర్పంచ్ కుంటుంబాల ఉసురు తగులుతుందన్నారు. అరెస్ట్ చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.తెలంగాణ ప్రజల పరిస్థితి పెనం మీద నుంచి పొయ్యిలో పడ్డట్లయిందని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. యూఎస్‌కు చెందిన 'ఓవర్సీస్ ఫ్రెండ్స్ ఆఫ్ భాజపా' ఎన్ఆర్ఐ నేతలతో ఆయన దృశ్యమాధ్యమం ద్వారా సమావేశమయ్యారు. అతి తక్కువ కాలంలో కాంగ్రెస్‌పై తీవ్ర వ్యతిరేకత నెలకొందని, రాష్ట్రంలో సీఎం హామీలకు విలువ లేకుండా పోయిందన్నారు. దక్షిణాదికి అన్యాయం పేరుతో ఆ పార్టీ దుష్ప్రచారం చేస్తోందని, మీడియా ప్రచారం తప్ప ప్రజలకు ఒరగబెట్టిందేమీ లేదన్నారు. భారాస పనైపోయిందని, ఆ పార్టీలో క్యాడర్ లేరన్నారు. ఆ పార్టీలో కొంతమంది నేతలు అవకాశవాద రాజకీయాలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. 2028 ఎన్నికల్లో తెలంగాణలో భాజపా అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఆదాయం కోసం కాకుండా ఆలయాల్లో ప్రజలకు సేవలందిస్తామని, హిందూ ధర్మం, ప్రజల ఆలోచనలకు అనుగుణంగా

# పెండింగ్ బిల్లుల కోసం చలో హైదరాబాద్





(మొదటి పేజీ తరువాయి)

మాజీ సర్పంచులకు మద్దతుగా తిరుమలగిరి పీఎస్ ముందు రోడ్డుపైన హరీశ్ రావుతో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు మండలి ప్రతిపక్ష నేత మధుసూధనాచారి, వేముల ప్రశాంత్ రెడ్డి, ఎమ్మెల్యేలు కొత్త ప్రభాకర్ రెడ్డి, డాక్టర్ సంజయ్ తోపాటు పలువురు నిరసనకు దిగారు. దీంతో పోలీసులు వాళ్లను పీఎస్ కు తరలించారు. పెండింగ్ బిల్లులు చెల్లించాలంటూ ఛలో హైదరాబాద్‌కు మాజీ సర్పంచ్ లు పిలుపునిచ్చారు. అయితే హైదరాబాద్ కు వెళ్లకుండా మాజీ సర్పంచ్ లను ముందస్తుగా అరెస్ట్ చేశారు పోలీసులు . జగిత్యాల జిల్లా వ్యాప్తంగా ఉన్న పలువురు మాజీ సర్పంచులను అరెస్ట్ చేసి స్థానిక పోలీస్ స్టేషన్లకు తరలించారు. మాజీ సర్పంచుల అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నామని మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. సీఎంను కలిసేందుకు వచ్చిన వారిని అడ్డుకోవడం అప్రజాస్వామికమన్నారు. గ్రామాభివృద్ధి కోసం ఖర్చు చేసిన డబ్బు ఇవ్వాలని కోరితే అరెస్టులు చేస్తారా అని ప్రశ్నించారు. వారంతా అప్పులు తెచ్చి, ఆస్తులు అమ్మి, భార్యాపిల్లల బంగారం తాకట్టు పెట్టారన్నారు. ప్రజాపాలన అంటే ఊరికి సేవ చేసిన మాజీ సర్పంచులను అరెస్టు చేయడమేనా?అని ప్రశ్నించారు. బడా కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లిస్తారు.. సర్పంచులకు చెల్లించరా? అని నిలదీశారు. మాజీ సర్పంచులను వెంటనే విడుదల చేయాలని.. బిల్లులు వెంటనే చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని కోరుతూ పోరుబాటకు పిలుపునిచ్చిన మాజీ సర్పంచ్‌లను రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడికక్కడ అరెస్టులు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ మేరకు ఎక్స్‌లో మాజీ మంత్రి పోస్టు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి వినతిపత్రం ఇవ్వాలని హైదరాబాద్‌కు వస్తే వారిని అడ్డుకోవడం, అక్రమంగా నిర్బంధించడం అప్రజాస్వామికమన్నారు. అప్పులు తెచ్చి, ఆస్తులు అమ్మి, భార్యా పిల్లల మీద ఉన్న బంగారం కుదువ పెట్టి గ్రామ అభివృద్ధి కోసం చేసిన డబ్బులు ఇవ్వాలంటే ప్రభుత్వం అరెస్టులు చేస్తోందని మండిపడ్డారు.ప్రజాపాలన అంటే ఊరికి సేవ చేసిన సర్పంచ్‌లను అరెస్టులు చేయడమేనా అని ప్రశ్నించారు. బడా కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లిస్తూ, చిన్న పనులు చేసిన మాజీ సర్పంచ్‌లకు మాత్రం బిల్లులు చెల్లించక పోవడంలో ఆంతర్యం ఏమిటని నిలదీశారు. అక్రమంగా నిర్బంధించిన, అరెస్టులు చేసిన మాజీ సర్పంచ్‌లు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అలాగే పెండింగ్ బిల్లులను తక్షణం చెల్లించాలని బీఆర్ఎస్ పార్టీ పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని హరీష్‌రావు ఎక్స్‌లో పోస్టు చేశారు. పెండింగ్ బిల్లుల కోసం మాజీ సర్పంచులు ఏడాదిగా తిరుగుతున్నారని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. వారి కుటుంబాలను రోడ్డున పడేయడం దారుణమని పేర్కొన్నారు. శాంతియుతంగా నిరసన చేస్తున్న వారిని ఎందుకు అరెస్టు చేస్తున్నారని ప్రశ్నించారు. పల్లె ప్రగతి పేరుతో తాము చేపట్టిన కార్యక్రమానికి తూట్లు పొడిచారని కేటీఆర్ ఆరోపించారు. పెండింగ్ బిల్లులు విడుదల చేయాలన్న మాజీ సర్పంచులను అరెస్టు చేయడాన్ని మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి ఖండించారు. ప్రజాపాలన అని చెప్పుకుంటున్న కాంగ్రెస్, రేవంత్ సర్కార్ ఉదయం 4 గంటలకే వారిని అక్రమంగా అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్లలో బందించడం హేయమైన చర్య అన్నారు. అప్పులు తెచ్చి చేసిన పనులకు బిల్లులు అడిగితే అక్రమంగా అరెస్ట్ చేస్తున్నారని మండిపడ్డారు. ప్రజలకు చేసిన పనులకే డబ్బులు ఇవ్వమంటే ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎందుకు ఇంత కోపమొచ్చిదని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్‌కు మాజీ సర్పంచులంటే ఎందుకింత కోమని విమర్శించారు. చిన్న కాంట్రాక్టర్లకు చెల్లించేందుకు డబ్బులు ఉండవు కానీ, బడా కాట్రాక్టులకు కమిషన్ల కోసం బిల్లులు చెల్లించేందుకు డబ్బులు ఉంటాయన్నారు. సర్పంచ్‌లకు బిల్లులు చెల్లించడానికి డబ్బులు లేవు కానీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాజగోపాల్ రెడ్డిలకు ఇవ్వడానికి, రూ.లక్షన్నర కోట్లతో మూసీ ప్రాజెక్ట్ చేపట్టడానికి రేవంత్ రెడ్డి దగ్గర డబ్బు ఉందని మండిపడ్డారు. పది నెలలుగా అడుగుతున్నా బిల్లులు చెల్లించకుండా సర్పంచ్‌లను ప్రభుత్వం వేధిస్తున్నదని చెప్పారు. ఇప్పటికే గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడింది, పారిశుధ్యం పడకేసిందని విమర్శించారు. మాజీ సర్పంచ్‌ల బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. అరెస్ట్ చేసిన మాజీ సర్పంచ్‌లను బేషరతుగా విడుదల చేయాలన్నారు.

# ఏడాదికి ఇక మిగిలింది 35 రోజులే

## ప్రజాపాలనలో ఇచ్చిన హామీలు ఏమయ్యాయి

## రాహుల్ సమాధానం చెప్పాలన్న కెటిఆర్

## ట్విట్టర్ వేదికగా ప్రశ్నల సంధింపు



హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్): అలవికాని హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శనాస్త్రాలు సంధించారు. వంద రోజుల్లో ప్రతి గ్యారెంటీ నెరవేరుతందని చెప్పిన మోసగాళ్లకు కౌంట్ డౌన్ స్టార్ట్ అయ్యిందని హెచ్చరించారు. ఇప్పటి వరకు 330 రోజులు ముగిశాయని, ఏడాది నిండడానికి ఇంకా 35 రోజులే మిగిలిందన్నారు. కాంగ్రెస్ హామీలపై ఢిల్లీ బాబు రాహుల్ గాంధీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. చెప్పిన హామీలన్నీ బూడిదలో పోసిన పన్నీరుగానే మిగిలాయని, చెప్పని మూసీలో లక్షల కోట్ల మూటలయ్యాయని మండిపడ్డారు. ఏడాది కాలమంతా అటెన్షన్ డైవర్షన్‌తో మూసీ సర్కార్ పబ్బం గడిపిందని విమర్శించారు. ఈ ప్రజా పాలనలో ధర్నాలు, రాస్తారోకోలు తప్ప చెప్పుకోవడానికి ఏమున్నదని ప్రశ్నించారు. వంద రోజుల్లో నెరవేరుతుంది ప్రతి గారంటీ' అని చెప్పిన మోసగాళ్లకు కౌంట్ డౌన్ స్టార్ట్ అయ్యిందంటూ కెటిఆర్ ట్వీట్ చేశారు. మూడు వందల ముప్పై రోజులు ముగిసింది, ఏడాది నిండడానికి 35 రోజులే మిగిలింది! ఏడాదికి 35 రోజులు మాత్రమే మిగిలింది-2 లక్షల జాబ్ లు ఎక్కడ అంటున్నారు నిరుద్యోగులు. ఎకరాకు రూ.15000 రైతు భరోసా ఏమైంది అంటున్నారు రైతన్నలు. పెంచిన రూ.4,000 పెన్షన్ ఎక్కడంటున్నారు అవ్వ తాతలు, నెల నెల ఇస్తామన్న రూ.2500 ఎక్కడబోయాయి అంటున్నారు అడబిడ్డలు. చి ఇస్తామన్న రూ.6,000 పెన్షన్ ఎక్కడని నిలదీస్తున్నారు దివ్యంగా అన్నలు,అక్కలు. ఉద్యోగులు మా పీఆర్సీ ఎక్కడ, మా డీఏలు ఎక్కడని సమ్మెలకు సై అంటున్నారు. కౌలు రైతులు రూ.15000 ఎక్కడ, రైతు కూలీలు రూ.12000 ఎక్కడ అంటున్నారు. తులం బంగారం ఎక్కడా అంటున్నారు మా బంగారు తల్లులు. చెప్పిన హామీలన్నీ బూడిదలో పన్నీరయ్యే? చెప్పని మూసీలో లక్షల కోట్ల మూటలాయే. ఏముంది ఈ ప్రజా పాలనలో గర్వకారణం ధర్నాలు,రాస్తారోకోలు తప్పజవాబు చెప్తావా ఢిల్లీ బాబు రాహుల్ గాంధీ?' అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు.



# 24 గంటల కరెంట్ ఘనత కెసిఆర్‌దే

## తప్పుదోవ పట్టించేలా కాంగ్రెస్ ప్రచారం

## మండిపడ్డ మాజీమంత్రి హరీష్ రావు

హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్): 24 గంటల కరెంటు విషయంలో దేశాన్ని తప్పుదోవ పట్టిస్తున్న జాతీయ కాంగ్రెస్ వైఖరిపై సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. నవ్విపోదురు గాక, నాకేం సిగ్గు అన్నట్టుంది కాంగ్రెస్ పార్టీ తీరు ఉన్నదని ఎద్దేవా చేశారు. దేశంలో రైతులకు 24 గంటల ఉచిత కరెంటును అందించిన ఏకైక రాష్ట్రంగా తెలంగాణను నిలిపింది బీఆర్ఎస్ పార్టీ, కేసీఆర్ అని చెప్పారు. 2018, జనవరి 1 నుంచే రాష్ట్రంలో అన్నదాతలకు 24 గంటల ఉచితంగా అందిస్తున్నామని చెప్పారు. కానీ, ఆ ఘనత కూడా తమదేనంటూ ఎన్నికలు జరుగుతున్న రాష్ట్రాల్లో ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటని విమర్శిచారు. గతంలో రైతులకు 24 గంటల ఉచిత కరెంటు దండగ అని, మూడు గంటల కరెంటు సరిపోతుందని రైతు వ్యతిరేక వైఖరిని ప్రకటించిన చరిత్ర రేవంత్ రెడ్డిది, కాంగ్రెస్ పార్టీదని మండిపడ్డారు. ఇప్పుడేమో ఎన్నికలు జరుగుతున్న రాష్ట్రాల్లో ఓట్ల కోసం కేసీఆర్ అందించిన 24 గంటల ఉచిత కరెంటు ఘనతను తమ ఖాతాలో వేసుకుంటూ దేశవ్యాప్తంగా ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారు విమర్శించారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో సాధించిన అభివృద్ధిని చూపించుకునే ముఖం లేక, తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ సాధించిన అభివృద్ధిని చూపించి ఓట్లు దండుకునే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఇది కాంగ్రెస్ పార్టీ ద్వంద్వ వైఖరికి, మోసపూరిత విధానానికి మరో నిదర్శనమని చెప్పారు.

ఎడిటోరియల్



# చిత్తవుతున్న పత్తి రైతులు

## అందని ద్రాక్షలా గిట్టుబాటు ధరలు

## దళారీలను ఆశ్రయిస్తున్న అన్నదాతలు

జిల్లాలో పత్తి రైతులు చిత్తవుతున్నారు. మద్ధతు ధర లభించక విలవిల్లాడుతున్నారు.రైతులు అనివార్యంగా ప్రయివేటు వ్యాపారులకే విక్రయించుకోవాల్సిన పరిస్థితి కనిపిస్తోంది. పత్తి పంటకు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర అందని ద్రాక్షలా మారింది. ఆరుగాలం శ్రమించి పండించిన పంటకు గిట్టుబాటు ధర లభించకపోవడంతో క్వింటాకు వెయ్యి రూపాయల వరకు నష్టపోతున్న పరిస్థితి ఏర్పడింది. గతంలో ఏటా ప్రభుత్వం కాటన్ కార్పొరేషన్ ద్వారా పత్తి కొనుగోలు చేపట్టేది. ఉమ్మడి విజయనగరం జిల్లాలో సాలూరు ఎఎంసి యార్డులో సిసిఐ కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి రైతుల నుంచి పత్తి కొనుగోలు చేసే అవకాశం వుండేది. అయితే గత కొంతకాలంగా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకుండా చేతులెత్తేసింది. దీంతో జిల్లాలో సాలూరు, పాచిపెంట, మక్కువ, కొమరాడ, పార్వతీపురం, బల్జిపేట, కురుపాం, పాలకొండ, సీతంపేట మండలాల్లో సుమారు 12వేల ఎకరాల్లో పత్తి సాగతువుంది. దిగుబడి సుమారు 20వేల క్వింటాళ్ల వరకు ఉండవచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. పొడవు గింజ పత్తి క్వింటాలుకు రూ.7500, పొట్టి గింజ పత్తి రూ.7120కు కొనుగోలు చేయాలని ప్రభుత్వం ప్రకటించింది. అయితే కాటన్ కార్పొరేషన్ ద్వారా పత్తి కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయకపోవడంతో రైతులు ప్రయివేటు వ్యాపారులకే విక్రయించుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. వ్యాపారులు నాణ్యతపై రకరకాల కారణాలతో పత్తి క్వింటాకు రూ.6200 నుంచి రూ.6400 మాత్రమే చెల్లిస్తున్నారు. దీంతో రైతులు క్వింటాకు వెయ్యి రూపాయల వరకు నష్టపోతున్నారు. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర ప్రకటనలకే పరిమితమైంది. రైతుల కాయకష్టం దళారుల బోజ్యం గా మారింది. పెట్టుబడి డబ్బులు కూడా రాని పరిస్థితిరైతులు ప్రస్తుతం పత్తి ఏరివేత పనుల్లో వున్నారు. మొదటి విడత ఏరివేత అయిన తరువాత అమ్ముకోవాల్సిన పరిస్థితి వుంది. ఎకరా పత్తి సాగుకు రైతులు సుమారు రూ.25వేల వరకు ఖర్చు చేయాల్సి వస్తోంది. దుక్కి నుంచి విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు కొనుగోలు, పండించిన తర్వాత ఏరివేత, రవాణా ఖర్చులు తడిసి మోపెడవుతున్న పరిస్థితి కనిపిస్తోంది. ఇలాంటి పరిస్థితుల్లో ఎకరా భూమిలో నాలుగు క్వింటాళ్ల పత్తి మాత్రమే దిగుబడి అవుతుంది. ప్రస్తుతం మార్కెట్లో లభిస్తున్న ధర ప్రకారం చూస్తే రైతులు పెట్టిన పెట్టుబడి డబ్బులు కూడా రాని పరిస్థితి ఏర్పడింది. ప్రభుత్వం మద్దతు ధర లభిస్తే ఎకరానికి రూ.5వేల నుంచి రూ.పదివేల వరకు ఆదాయం వచ్చే అవకాశం ఉంది. మద్దతు ధర లభించక పోతే తమ కష్టం దళారీల పాలయినట్లేనని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.కాటన్ జిన్నింగ్ మిల్లు యాజమాన్యంతో కుమ్మక్కురామభద్రపురం మండలంలోని ముచ్చర్లవలస గ్రామంలో నందిని కాటన్ జిన్నింగ్ మిల్లు వుంది. గత కొన్నేళ్లుగా ఈ మిల్లు యాజమాన్యం పత్తి రైతులను అడ్డగోలుగా దోపిడీ చేస్తోంది. వ్యవసాయ, మార్కెటింగ్, సిసిఐ అధికారులు జిన్నింగ్ మిల్లు యాజమాన్యంతో కుమ్మక్కై రైతులకు మద్దతు ధర అందకుండా చేస్తున్నారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. కొన్నేళ్ల క్రితం వరకు సాలూరు ఎఎంసి యార్డ్లో సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి రైతుల నుంచి నేరుగా కొనుగోలు చేసేది. అయితే గత రెండేళ్లుగా సిసిఐ కొనుగోలు కేంద్రం జిన్నింగ్ మిల్లు వద్దనే ఏర్పాటు చేసి రైతులను దోపిడీకి గురి చేస్తోంది. మన్యం జిల్లాలో పత్తి సాగు చేస్తున్న సుదూర మండలాలైన పాలకొండ, సీతంపేట, భామిని, కొమరాడ, కురుపాం నుంచి కూడా పత్తిని జిన్నింగ్ మిల్లు వద్దకే తీసుకొచ్చి అమ్ము కోవాల్సిన పరిస్థితిని అధికారులు కల్పిస్తున్నారు. 50 నుంచి వంద కిలోమీటర్ల దూరం నుంచి పత్తిని రైతులు తీసుకురావడం కష్టమైన పనిగా భావిస్తున్నారు. దీంతో నష్టానికైనా వ్యాపారులకే తెగనమ్ముకొంటున్నారు. జిన్నింగ్ మిల్లు యజమాని కూడా కమిషన్ ఏజెంట్లను నియమించుకుని గ్రామాల్లో రైతుల నుంచి పత్తి కొనుగోలు చేస్తున్నారనే వాదనలు వినిపిస్తున్నాయి.

# నేతిబీర చందంగా...టిటిడి పాలకమండలి!

క్విడ్‌ప్రోకో...ఈ పదం వైఎస్ హయాంలో జగన్ గురించి బాగా ప్రాచర్యం పొందింది. నీకు మేలు చేసినందుకు...నాకు ఆర్థికంగా మేలు చేయడం అన్న పరిభాషలో వాడారు. తండ్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి అధికారం అడ్డం పెట్టుకుని వైఎస్ జగన్ కంపెనీలకు మేళ్లు చేస్తే...అందుకు ప్రతిఫలంగా ఆదాయం పొందారని జగన్‌పై ఆరోపణలు ఉన్నాయి. జగన్ పాలనా కాలంలో కూడా ఇదే వ్యాప్తి చెందింది. చివరకు ఓట్లను రాబట్టు కోవడం కోసం బటన్ నొక్కి..డబ్బుల పందేరం చేశారు. అయితే ప్రజలు ఈ తాయిలాలకు లొంగలేదు. ఇక్కడ క్విడ్‌ప్రోకో పనిచేయలేదు. దీంతో మరోమారు జగన్‌కు అధికారం దక్కలేదు. స్థూలంగా ఇదీ జగన్ క్విడ్‌ప్రోకో.. వ్యవహారం. ఇప్పుడు అచ్చం అలాంటి వ్యవహారమే టిటిడి విషయంలో జరిగింది. చంద్రబాబు కూడా క్విడ్‌ప్రోకోను ఆశ్రయించారు. విపక్షంలో ఉన్న సమయంలో వార్తల పరంగా తనకు అండగా ఉన్న ఓ ఛానల్ ప్రతినిధిని ఏకంగా టిటిడి ఛైర్మన్‌ను చేసేసారు. అనూహ్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు కనిపించినా..దీనివెనక క్విడ్‌ప్రోకో దాగి వుందని మెల్లగా జనాలకు ఇప్పుడిప్పుడే అర్థం అవుతోంది. కొండంత రాగం తీసి..ఇప్పుడు చంద్రబాబు తన సహజ రాజకీయన్యాయం పాటించారు. ఒకటి సొంత కులానికి చెందిన కమ్మవారిని నియమించుకున్నారు. జగన్ హయాంలో సొంతకులానికి చెందిన క్రిష్టియన్‌ను నియమించారు. జగన్ నిర్ణయానికి,చంద్రబాబు నిర్ణయానికి పెద్దగా తేడాలేదని గుర్తించాలి. తిరుమలను ప్రక్షాళనచేస్తా... తిరుమలను పరమ పవిత్రంగా మారుస్తానని చంద్రబాబు నాయుడు అధికారం లోకి రాగాను ప్రకటించారు. కొత్త ఇవోగా శ్యామలరావును పంపించారు. జెఇవోగా వెంకయ్య చౌదరిని పంపారు. ఆ తరవాత జగన్ హయాంలో లడ్డూ కల్తీ జరిగిందని గగ్గోలు మొదలయ్యింది. దీంతో ప్రపంచ వ్యాప్తంగా ఆందోళన మొదలయ్యింది. ఆందోళనలు, ధర్నాలు,సనాతన ధర్మం ఇలా..పోరాటాలు సాగాయి. డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ కూడా సనాతన ధర్మాన్ని భుజానికి ఎత్తుకున్నాయి. అయితే ఇదంతా మంచికే అనుకునే సమయంలో కుండెడు తేనులో నీటిబొట్టు వదిలినట్లుగా తిరుమల పవిత్ర వ్యవహారం సాగింది. టిటిడి బోర్డులో ఆధ్యాత్మికతకు చోటిస్తారని అంతా భావించారు. తిరుమల వ్యవహారాలను చక్కిదిద్దుతానన్న చంద్రబాబు ప్రకటనను నమ్మారు. కానీ చంద్రబాబు తన చాణక్యాన్ని ప్రదర్శించి, తన రాజకీయపోరాటానికి మద్దతుగా నిలిచిన ఓ టీవీ ఛానల్ యజమాని బిఆర్ నాయుడును టిటిడి ఛైర్మన్ పదవికి ఎంపికచేశారు. నిజానికి ఇంత ఉదాత్తమైన పదవిని ఆధ్యాత్మిక ప్రయాణం సాగిస్తున్న ఎందరో మహానుభావుల్లో ఒకరిని ఎంపికచేస్తారి అంతా అనుకున్నారు. ఎందుకంటే చంద్రబాబు అలాంటి వాగ్దానాలు చేశారు. అలాంటి వారిని ఎవరినైనా ఎంపిక చేస్తారని భావించారు. రాజకీయంగా నిస్వార్థంగా ఉన్నవారిని ఎంపిక చేసి, తిరుమల శ్రీవారిని భక్తులకు చేరువ చేస్తారని నమ్మారు. నేను మారానని చెప్పిన చంద్రబాబు మారలేదని రుజువు చేసుకున్నారు. మొత్తంగా టీటీడీ పాలకమండలి నియామకంలో గందరగోళం నెలకొంది. టీటీడీ ఛైర్మన్‌గా బీఆర్ నాయుడు, కొందరు సభ్యులపై విమర్శలు వచ్చినా ...నిర్ణయం మారలేదు. మిడ్ నైట్ మసాలా షో నడిపిన వాళ్లకి టీటీడీ బాధ్యతలా..? అంటూ సోషల్ మీడియాలో దుమారం రేగుతోంది. కొందరు ఇతర రాష్ట్రాల సభ్యులపై కూడా ఆరోపణలు ఉన్నాయి. అదేవిధంగా ఆధ్యాత్మికత కోసం పాటుపడుతున్న ఏ ఒక్కరూ ప్రస్తుత పాలకమండలిలో చోటు దక్కించుకోలేదు. నిజంగానే తిరుమల పవిత్రతను కాపాడాలన్నా, పటిష్టంగా మార్చాలన్నా అనేకమంది అకింత భావంతో పనిచేస్తున్నవారు ఉన్నారు. మాజీ డిజిపి అరవిందరావు ఉన్నారు. ఆయన ఎపికి చెందిన వారే. గతంలో సిఎస్‌గా, టిటిడి ఇవోగా పనిచేసిన ఎల్వీ సుబ్రమణ్యం ఉన్నారు. ఐవైఆర్ కృష్ణారావు లాంటి వారు ఉన్నారు. వీరంతా ఇవోలుగా బాగా పనిచేసిన అనుభవం కలిగిన వారు. వీరు కాకుండా రాజకీయంగా నిస్వార్థంతో ఉన్నవారు కూడా ఉన్నారు. కానీ వీరెవ్వరూ ముఖ్యమంత్రి చంద్రబాబు కళ్లకు ఆనలేదు. కారణం ఏమంటే ఇలాంటి వారితో ..తనకు పెద్దగా రాజకీయంగా ఒరిగేదేమీ ఉండదు కనుక. ఇకపోతే ఆధ్యాత్మిక రంగంలో ఉన్న వారికి కూడా పాలకమండలిలో చోటు దక్కలేదు. టీటీడీ పాలక మండలిలో బ్రాహ్మణులకు మొండి చెయ్యి ఇచ్చారు. ఏపీ నుంచి ఒక్క బ్రాహ్మణ వ్యక్తికి కూడా టీటీడీలో చోటు దక్కలేదు. సీఎం చంద్రబాబు ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన హామీని గాలికి వదిలేశారు. టీడీపీ మేనిఫెస్టోలో టీటీడీ పాలకమండలిలో ఒక బ్రాహ్మణ వ్యక్తికి సభ్యులుగా అవకాశం ఇస్తామని హామీ ఇచ్చి దానిని తుంగలో తొక్కారు. బీఆర్ నాయుడుకు టీటీడీ ఛైర్మన్ పదవి ఇస్తారని ఎవరు కూడా ఊహించి ఉండరు. అందుకే ఇప్పుడు టీటీడీ ఛైర్మన్‌గా బీఆర్ నాయుడు నియామకం చర్చనీయాంశంగా మారింది. బిఆర్ నాయుడుతో ఎన్నికల కంటే చాలా ముందే టీడీపీ ఒప్పందం కుదుర్చుకున్నట్లు తెలుస్తోంది. దానిలో భాగంగానే టిడిపికి ఆయన సారథ్యంలోని ఛానల్ బహుళ ప్రచారం నిర్వహించింది. ఇదంతా ఒక ఎత్తయితే రాష్ట్ర విభజన జరిగిన తరవాత తెలంగాణ ఎమ్మెల్యలేను అవమానాలకు గురిచేస్తున్నారు. వారి సిఫార్సులను పరిగణనలోకి తీసుకోవడం లేదు. మనమంతా ఒక్కటే.. అన్నదమ్ముల్లా కలసి ఉందామని చెబుతున్న వారు తెలంగాణ పట్ల నిర్లక్ష్యంగా ఉంటున్నారు. తిరుమల తిరుపతి దేవస్థానంలో(టీటీడీ) తెలంగాణ ఎమ్మెల్యేల సిఫారసు లేఖలు రద్దు చెయ్యడం చాలా బాధాకరమని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి,ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ ఇప్పటికే పేర్కొన్నారు. టీటీడీలో తెలంగాణ భక్తులకు దర్శనాలు ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతున్నారని అన్నారు. టీటీడీ ఇప్పటికైనా తెలంగాణ ప్రజాప్రతినిధుల లేఖలు తీసుకొని దర్శనాలు కేటాయించాలని చేసిన డిమాండ్‌పై చంద్రబాబు స్పందించక పోవడం దారుణం కాక మరోటి కాదు. డిసెంబర్‌లో జరిగే తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో ఎమ్మెల్యేలందరూ కలిసి ఓ నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుదని కూడా హెచ్చరిం చారు. కాగా శ్రీవారి దర్శనా నికి తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫారసు లేఖలు తీసుకోవడం లేదనే విషయాన్ని దయల్ యువర్ ఈఓలో శ్యామలా రావు స్వయంగా చెప్పిన విషయాన్ని అనిరుధ్ రెడ్డి ప్రస్తావించారు. శ్రీవారి దర్శనానికి ఆంధ్రప్రదేశ్ నుంచి వచ్చిన సిఫారసు లేఖలు మాత్రమే అనుమతిస్తు న్నామని చెప్పారని తెలిపారు. అందుకే 'తెలంగాణ ఎమ్మెల్యేల సిఫారసు లేఖలు టీటీడీ రద్దు చేసింది. తెలుగు రాష్ట్రాల్లో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు సమన్యాయం, గౌరవం కల్పించాలి. తెలంగాణలో భద్రాచలంతో పాటు ముఖ్య పుణ్యక్షేత్రాలలో ఏపీ ప్రజాప్రతినిధులకు ప్రాముఖ్యత ఇచ్చి గౌరవిస్తున్నారు. తిరుమలలో కూడా తెలంగాణ సిఫారసు లేఖలు దర్శనాలు కేటాయించి గౌరవించాల్సి ఉంది.



(ఆధ్యాత్మిక చింతన)




## నాగుల చవితి సందర్భంగా పెదశేష వాహన సేవ

### నేటి రాత్రికి మాడవీధుల్లో ఊరేగనున్న శ్రీవారు

నాగుల చవితి పర్వదినం సందర్భంగా తిరుమలలో నవంబరు 5వ తేదీ మంగలవారం పెద్దశేష వాహనంపై శ్రీవారు ఊరేగనున్నారు. రాత్రి 7 నుండి 9 గంటలవరకు శ్రీ మలయప్పస్వామివారు ఉభయ దేవేరులతో కలిసి దర్శనమివ్వనున్నారు. సర్పరాజైన ఆదిశేషువు జగన్నాథునికి నివాస భూమిగా, తల్పంగా, సింహాసనంగా స్వామివారికి విశేష సేవలందించినట్లు పురాణాలు చెబుతున్నాయి. శ్రీ వేంకటేశ్వరస్వామి సహస్రనామాలతో శేషసాయి, శేషస్తుత్యం, శేషాద్రి నిలయం అంటూ నిత్య పూజలు అందుకుంటున్నారు. అటు రామావతారంలో లక్ష్మణుడిగా, కృష్ణావతారంలో బలరామునిగా స్వామివారికి అత్యంత సన్నిహితునిగా వ్యవహరించే ఆదిశేషువు శ్రీ వైకుంఠంలోని నిత్యసూరులలో ఆద్యుడు. ఈ విధంగా స్వామివారు, దాసభక్తికి మారురూపంగా నిలిచే తన ప్రియ భక్తుడైన శ్రీ ఆదిశేషుడిపై ఉభయదేవేరులతో కూడి తిరువీధులలో విహరిస్తూ భక్తులకు అభయమివ్వడమే కాకుండా శరణాగతి ప్రపత్తిని కూడా సాక్షాత్కరింపచేస్తాడు. అందుకే బ్రహ్మోత్సవ వాహన సేవలలో కూడా తొలి ప్రాధాన్యత ఆదిశేషునికే ఆ భగవంతుడు ప్రసాదించాడు.

# దీపం జ్ఞానానికి ప్రతీక

శివకేశవులకు అత్యంత ప్రీతిపాత్రమైన మాసం కార్తీకం. ఈ నెలలో చంద్రుని వెన్నెలకాంతులు పౌర్ణమి రోజున నిండుగా భూమిపైకి ప్రసరిస్తాయి. స్వచ్ఛమైన పాలనురుగు లాంటి వెన్నెలను మనం పౌర్ణమి రోజున వీక్షించగలం. శ్రీశైలంలో భక్తుల రద్దీ పెరిగింది. ఇక్కడ దీపాలంకరణ చేపట్టారు. క్షీరసాగర మధన సమయంలో వెలువడిన హాలహలాన్ని పరమేశ్వరుడు సేవించి తన గొంతులో వుంచుకున్నాడు. అయితే ఆ విష ప్రభావానికి శివుడు అస్వస్థతకు గురయ్యాడు. అగ్ని స్వభావం గలిగిన ఆ విషం నుంచి మహేశ్వరుడిని కాపాడమని అమ్మవారు అగ్నిదేవున్ని ప్రార్థించింది. అనేక సపర్యల అనంతరం శివుడు కోలుకున్నాడు. అగ్నిస్వభావం వున్న కృతికానక్షత్రానికి పార్వతీదేవి కృతజ్ఞతగా కార్తీక పౌర్ణమి నాడు జ్వాలాతోరణం ఏర్పాటుచేసింది. అందుకనే ఈ పౌర్ణమిని అత్యంత విశిష్టమైనదిగా పేర్కొంటారు. ఈ రోజున మహిళలు పగలంతా ఉపవాస దీక్షలో వుండి రాత్రి దీపారాధన చేయాలి. ఇంటి ముందు వాకిట్లలో, పుణ్యతీర్థాల్లో, దేవాలయప్రాంగణాల్లో , నదీతీరాల్లో, పుష్కరిణుల్లో దీపాలను వెలిగిస్తారు.ఇదో అద్భుతఘట్టం. కార్తీక మాసం ఆధ్యాత్మికపరంగా విశిష్టమైన నెల. ఈ మాసంలో అత్యంత పవిత్రమైనది కార్తీకపౌర్ణమి కావడంతో భగవంతుని కృపకు ఎంతో ఉపకరిస్తుంది. ఈ రోజున తమ శక్తికొలది దానాలు చేస్తే ఎంతో ఉపయుక్తంగా ఉంటుంది. మార్కండేయ పురాణగ్రంథం దానం చేస్తే మంచిదని ధర్మగ్రంథాలు పేర్కొంటున్నాయి. సంవత్సరంలో ప్రతి మాసానికీ ఒక్కొక్క విశిష్టత ఉంటుంది. అన్ని మాసాల్లోనూ కార్తికమాసానిది ఓ విశిష్టశైలి. ఇది హరిహరులకు ప్రీతికరమైన మాసమంటారు. హరి స్థితికారకుడైతే, హరుడు శుభంకరుడు. వీరిద్దరి ఆరాధన అంటే- మనం చరించే 'స్థితిగతి' సవ్యంగానూ, ఆచరించే ప్రతీ కర్మ శుభాలనిచ్చేదిగానూ ఉండాలన్న ఆశయసిద్ధికై అంతర్ముఖయానం గావించుకోవాలన్న దానికి ప్రతీక ఈ మాసమని చెబుతారు. కార్తికస్నానం, దీపం, వ్రతం, పౌర్ణమి, సమారాధన, ఉపవాసాలు, జాగరణలు భక్తితత్వాన్ని పెంచేవిధంగా ఉంటాయి. కార్తిక సోమవారాలు మరింత ప్రత్యేకం. మాసంలో ప్రాతఃకాలపు స్నానాలకు ఎంతో ప్రాముఖ్యమిస్తారు. ప్రాతఃకాలంలో చేసే స్నానం రుషీస్నానం, ఉత్తమమైంది. ఈ మాసం ప్రవేశించేనాటికి వర్షరుతువు సమాప్తమవుతుంది. వర్షజలధారలు సమస్తమూలికల సారాన్ని, భూపొరల్లోని ధాతువుల సారాన్ని కలగలుపుకొని నదుల్లోకి అంతర్వాహినిగా వచ్చిచేరతాయి. షధజలంలా జలప్రవాహాలు పరిఢవిల్లుతాయి. ప్రవాహవేగానికి ఎదురుగా నిలబడి స్నానమాచరిస్తే- జలప్రవాహాల్లో ఔషధీయగుణాలు, విద్యుత్ తరంగాలు దేహానికి ఆరోగ్యాన్ని ప్రసాదిస్తాయి. స్నానానంతరం రావిచెట్టు, తులసి, ఉసిరిక చెట్ల వద్ద దీపారాధన, దైవారాధన చేయాలని శాస్త్రాలు చెబుతున్నాయి. ఈ వృక్షసంపద ఆరోగ్య భాగ్యాన్ని కలుగజేస్తుంది. యజ్ఞ ద్రవ్యంగానూ ఉపయోగపడుతుంది. జ్ఞానానికి చిహ్నం దీపం. సర్వసంపదలు జ్ఞానంవల్ల లభిస్తాయి. ఈ మాసంలో దీపదానం ప్రాశస్త్యం చాలా ఉంటుంది. ఈ మాసం ఆసాంతం దీపారాధన చేసి చివరిరోజున వెలుగుతున్న వెండి ప్రమిదను దానంచేస్తే- అనంతపుణ్యఫలం, సకల ఐశ్వర్యాలు కలుగుతాయంటారు. జ్ఞానం సకల సంపదలకు నెలవు కాబట్టి, ఆ జ్ఞానాన్ని పదుగురికీ పంచి ప్రకాశవంతమైన జీవనవిధానాన్ని సమాజంలో నెలకొల్పాలన్న సందేశం ఇందులో ఉంది. మానవాతావరం దృష్ట్యా ఏక భుక్తమే ఆరోగ్యానికి శ్రీరామరక్ష. ఈ కాలంలో జఠరాగ్ని మందంగా ఉంటుంది. దాన్ని చురుగ్గా ఉంచేందుకు ఏకభుక్తమే ఔషధం. అన్నార్తుల క్షోభ ఎటువంటిదో తెలుసుకోవాలన్నది ఉపవాసాల పరమార్థం. ఉపవాసం అంటే ఆహారంలేకుండా దినం గడపడమని కాదు- భగవన్సాన్నిధ్యంలో ఆ రోజును గడపడం. కార్తిక సోమవారాలది పెద్ద సందడి. సోమవారం శివుడికి ప్రీతికరమైన రోజు. మారేడు దళాలతో పూజిస్తే శివసాయుజ్యం లభిస్తుందని పురాణప్రవచనం. శివుడు ప్రేమ మయుడు.

# బీఆర్ఎస్ నాయకులకు సిగ్గు ఉండాలి...




## 10 సంవత్సరాల మీ పాలనలో చేసింది ఏమీ లేదు...

## 9 నెలల్లో రైతు రుణమాఫీ చేసి చూపించాం...

## నందిగామ మండల అధ్యక్షులు జంగా నర్సింహా యాదవ్....

**క్రైమ్ మిర్రర్ , నందిగామ:** గత పది సంవత్సరాల్లో గ్రామపంచాయతీ వ్యవస్థనీ విచ్ఛిన్నం చేసిన దుర్మార్గపు టీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం ఇప్పుడు ధర్నాలకు దిగడం సిగ్గుచేటనీ నందిగామ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జంగా నరసింహా యాదవ్ ధ్వజమెత్తారు.నందిగామ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జంగా నర్సింహా యాదవ్ మీడియా సమావేశం నిర్వహించారు .. ఈ సమావేశంలో మండల అధ్యక్షులు జంగా నర్సింహా యాదవ్ గారు మాట్లాడుతూ గత కేసీఆర్ 10 సంవత్సరాలు పరిపాలించి తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల కుప్పలుగా మార్చారాని అన్నారు... తెలంగాణ రాష్ట్రంలో గ్రామాలను అభివృద్ధి చేస్తానని కేసీఆర్ అన్నమాట నిజం కాదా గ్రామపంచాయతీ నిధులు ఎక్కడ పోయినాయి కేసీఆర్ ఎందుకు ఇవ్వలేరు అని ప్రశ్నించారు.. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు చేస్తున్న అభివృద్ధిని ఓర్వలేక ఈ ధర్నాలు చేస్తున్నారా అని అన్నారు.. బారస నాయకులు జవాబు చెబుతారా..అని ఘాటుగా విమర్శించారు... ఈ కార్యక్రమంలో ఎంపిటిసి లో కుమార స్వామి గౌడ్ , కొమ్ము కృష్ణ , చంద్రపల్ రెడ్డి ,జిల్లాల బలరెడ్డి , పాశుల బుచ్చయ్య , చిందం నర్సింలు , వెంకమ్మ గూడ మాజీ సర్పంచ్ వీరేందర్ గౌడ్ , గుండాల వెను గోపాల్ , ఆవుల శివ శంకర్ , నవాబ్ పేట రవీందర్ , ఎస్టీ సెల్ శ్రీను నాయక్ , గునుగుర్తి రాజశేఖర్ , కుందరం వెంకట్ రెడ్డి , సకాలి నర్సింహా , సత్యనారయణ , జలగూడెం రాజు , నందిగామ మండల నాయకులు యువజన కాంగ్రెస్ నాయకులకు తదితరులు పాల్గొన్నారు.



# పెండింగ్ బిల్లులను వెంటనే మంజూరు చేయాలి

**కేశంపేట,(క్రైమ్ మిర్రర్):** గత ప్రభుత్వ హయాంలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించిన పెండింగ్ బిల్లులను వెంటనే మంజూరు చేయాలని మాజీ సర్పంచులు అన్నారు. సోమవారం తలపెట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమంలో పాల్గొనడానికి బయలుదేరిన మండలానికి చెందిన పలువురు మాజీ సర్పంచ్ లను పోలీసులు ముందస్తుగా అదుపులోకి తీసుకున్నారు.తెలంగాణ రాష్ట్రంలో 12,769 గ్రామ పంచాయతీలలో పెండింగ్ బిల్లులను తక్షణమే విడుదల చేయాలని, శాంతియుత మార్గంలో నిరసన తెలపడానికి వెళ్తున్న సర్పంచ్లను, పోలీసులతో అణచివేయాలనే ధోరణి మంచి పద్ధతి కాదన్నారు.ప్రజా పాలన అంటే ఇదేనా? తమకు రావలసిన పెండింగ్ బిల్లులను అడుగుతే అరెస్టులా అంటూ ప్రశ్నించారు. రానున్న రోజుల్లో ప్రజల ఆగ్రహానికి ఈ ప్రభుత్వం గురికాక తప్పదని, ఇప్పటికైనా ప్రభుత్వం మాజీ సర్పంచులకు రావలసిన పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు.అరెస్ట్ అయిన వారిలో కేశంపేట మాజీ సర్పంచ్,వెంకట్ రెడ్డి,కొత్తపేట మాజీ సర్పంచ్ నవీన్ కుమార్, ఇప్పలపల్లి మాజీ సర్పంచ్ తోట ఆంజనేయులుతో పాటు తిరుమల్ రెడ్డి శ్రీనివాస్ లు ఉన్నారు.



# ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని దశల వారిగా నెరవేరుస్తున్నాం

### బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ 1వ వార్డు కార్పొరేటర్ తలారి చంద్రశేఖర్

**గండిపేట్(క్రైం మిర్రర్):** అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటిస్తు సకాలంలో పూర్తి చేసేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ 1వ వార్డు కార్పొరేటర్ తలారి చంద్రశేఖర్ అన్నారు. వార్డు పరిధిలోని సుబ్రహ్మణ్యం కాలనీలో 18.50 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులను సోమవారం ఆయన ముఖ్య అతిథిగా హజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని దశల వారిగా నెరవేరుస్తున్నామన్నారు. కాలనీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, మంచినీరు, సీసీ రోడ్డు సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరించామన్నారు. దీనికి సానుకూలంగా హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. రానున్న రోజుల్లో సైతం ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తానన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బత్తుల నరేందర్, కాలనీ అధ్యక్షులు రమేష్‌మంద, ప్రధాన కార్యదర్శి మహేష్‌కుమార్, ఉపాధ్యక్షుడు కొండల్‌రావు, సంయుక్త కార్యదర్శి పద్మారెడ్డి, కోశాధికారి శ్రీకాంత్ బిల్లపాటి, ఫణికుమార్, బి.కిషోర్, ఏ.మురళీ, రాజేష్‌ఖన్నా, వై.సురేందర్, ఎ.అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చే ప్రతి పిలుపును విజయవంతం చేయాలి

### రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్



**గండిపేట్(క్రైం మిర్రర్):** తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చే ప్రతి పిలుపు విజయవంతం చేసేందుకు ప్రతి నాయకుడు, కార్యకర్త కృషి చేయాలని రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ అన్నారు. సోమవారం రాజేంద్రనగర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆయన సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టనున్న కుటుంబ సర్వే ప్రారంభం కానుందన్నారు. ఈ కార్యక్రమానికి బరేలి నియోజకవర్గం పార్లమెంట్ సభ్యులు, యువనేత రాహుల్‌గాంధీ హజరై సర్వేను ప్రారంభించనున్న సందర్భంగా ఆయన నగరానికి విచ్చేయనున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రానికి ఎన్నికలు జరిగిన తర్వాత మొదటి సారి హైదరాబాద్‌కు వచ్చేస్తున్న సందర్భంగా బేగంపేట్ ఎయిర్‌పోర్టుకు సోమవారం ఉదయం రానున్న నేపథ్యంలో రాజేంద్రనగర్ నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లి ఘనంగా స్వాగతం పలికాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్‌ముదిరాజ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కుల గణన సమావేశానికి ముఖ్య అతిథిగా రాహుల్‌గాంధీ పాల్గొంటారన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం నుంచి దాదాపు మూడు వేల మంది కార్యకర్తలతో డైరీ ఫామ్ చౌరస్తాలో మధ్యాహ్నం 1.30 గంటలకు కలుసుకోని అక్కడి నుంచి బేగంపేట్ విమానాశ్రయానికి తరలివెళు న్నామన్నారు. నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రతినిధి ముంగి జైపాల్‌రెడ్డి,నరేందర్, గండిపేట్ మండల అధ్యక్షులు అశోక్‌యాదవ్, పార్టీ మండల అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఇంటింటి సర్వేను సమన్వయంతో పూర్తి చేస్తాం

### రాజేంద్రనగర్ సర్కిల్ ఉపకమీషనర్ రవికుమార్.





**గండిపేట్(క్రైం మిర్రర్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ఇంటింటి సర్వేను సమన్వయంతో పూర్తి చేస్తామని రాజేంద్రనగర్ సర్కిల్ ఉపకమీషనర్ రవికుమార్ అన్నారు. గత రెండు రోజుల క్రితం సర్కిల్ కార్యాలయంలో ప్రభుత్వ ఉపాధ్యాయులకు నిర్వహించిన ట్రైనింగ్‌కు గైహాజరైన ఉపాధ్యాయులకు సోమవారం ఫైనల్ ట్రైనింగ్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా సర్వే చేసే విధానాలను వివరంగా వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటికి వెళ్లి ప్రతి ఒక్కరి పూర్తి వివరాలు తీసుకునేలా చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. దీనిని విజయవంతం చేసేందుకు అందరు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఈవో శంకర్, సీవో విజయ్, ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాలను సందర్శించిన పరిగి ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి



**క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల:** వికారాబాద్ జిల్లా పరిగి నియోజకవర్గం సయ్యద్ మల్కాపూర్ గ్రామంలోని మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలను పరిగి నియోజకవర్గ ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోనికి వచ్చిన తరువాత విద్యావ్యవస్థను రోజురోజుకు బలపరుస్తుందని వారు సూచించారు. గురుకుల పాఠశాల విద్యార్థులకు డైట్ కాస్మోటిక్ చార్జీలు 40 శాతం పెంచారని వారు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి కేక్ కట్ చేసి విద్యార్థులకు కావలసిన స్టేషనరీ వస్తువులను అందించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి హనుమంతు ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎర్రగడ్డ పల్లి కృష్ణ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లాలు కృష్ణ ప్రసాద్, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఈ దారిపై వెళ్లాలంటే నరకయాతనే

గండిపేట్(క్రైం మిర్రర్): నానా ఇబ్బందులు పడుతున్న వాహనాదారులను పట్టించుకునే నాధుడే కరువైయ్యారని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వనంపల్లి జైపాల్‌రెడ్డి అన్నారు. సోమవారం ఆయన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని దుర్గానగర్ నుంచి ఆరాంఘర్ వెళ్లే రైల్వే ట్రాక్ బ్రిడ్జీ కింద గతంలో వర్షాలు పడి రోడ్డు పూర్తిగా గుంతలు పడడం జరిగిందన్నారు. వాహనాదారులు రైల్వే బ్రిడ్జీ కింద నుంచి వెళ్లాలంటే నానా ఇబ్బందులు పడుతున్నారన్నారు. వాహనాదారులు బాబుల్‌రెడ్డినగర్ నుంచి ఆరాంఘర్ చౌరస్తా వరకు ప్రతి రోజు గంటల తరబడి వేచి ఉండాల్సి వస్తుందన్నారు. కిలోమీటర్ల కోద్ది వాహనాలు నిలిచిపోతున్నాయని మున్సిపల్ అధికారులు ఇప్పటికైనా స్పందించి గుంతలు పడ్డా రోడ్లకు వెంటనే మరమత్తులు చేయించాలని అన్నారు.





# తెలంగాణ రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎన్నికైన అక్షర

### సన్మానించిన యూవజన సంఘాల నాయకులు స్కూల్ సిబ్బంది

**క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల:** వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో చదువుతున్న 10 వ తరగతి విద్యార్థిని అక్షర తెలంగాణ రాష్ట్ర స్థాయిలో నిర్వహించే కబ్బడి పోటీలకు ఎన్నికైనందుకు సోమవారం చౌడాపూర్ మండల యువజన సంఘాల నాయకులు పాఠశాల సిబ్బంది ఘనంగా సన్మానించారు. ప్రధానోపాధ్యాయులు భాగ్యవతిని వ్యాయామ ఉపాధ్యాయులు ఇసన్ గారిని కూడా ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అశోక్ కుమార్,పాఠశాల చైర్మన్ అలవెలు,సలీమ్,జిల్లా మాలమహానాడు అధ్యక్షులు



బి.వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ యువజన అధ్యక్షులు రాము,రాజు,మణికంఠ,గోపాల్,బాల్ రాజ్,ప్రభు,ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# పేకాటలో ఉన్నదేవారు..??

## పేకాట స్థావరంపై జిల్లా టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడులు...
## 7 మందిని పై కేసు..రూ.80వేలు స్వాదీనం...
## అధికార పార్టీ నాయకులు ఉన్నట్లు పుకార్లు..?
## ఫోటోలు, వీడియోలు బహిర్గంతకు నిరాకరణ...



**క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** పేకాట రాయుళ్లపై దాడులు చేసిన సంఘటన వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంలో తీవ్ర కలవరం రేపుతోంది.ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి ఆదివారం రాత్రి తాండూరు పట్టణం నెహ్రూ గంజ్ పరిధిలో ఆదివారం రాత్రి గుట్టుగా పేకాట ఆడుతున్న స్థావరంపై జిల్లా టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహించి 7 మందిని పట్టుకొగా అందులో అధికార పార్టీకి చెందిన నాయకులు ఉన్నట్లు పుకార్లు షికార్లు చేశాయి. ఇందులో తాండూరు ప్రాంతానికి చెందిన 7 మంది బడా నేతలు, వ్యాపారులు ఉన్నట్లు గుస గుసలు వినిపించాయి.వారి వద్ద నుంచి రూ. 80వేల నగదును స్వాదీనం చేసుకుని తాండూరు పట్టణ పోలీసులకు అప్పగించినట్లు తెలుస్తుంది.ఈ సంఘటన తాండూరులో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.అయితే ఇందులో అధికార పార్టీకి చెందిన నాయకులు, వ్యాపారులు ఉండడంతో విషయాన్ని బయటకు రానీయకుండా తెరవెనుక రాజకీయాలు చేస్తున్నట్లు విమర్శలు వినిపిస్తున్నాయి. మొత్తానికైతే తాండూరులో పేకాట నిందితుల ఘటన కలవరం రేపింది.





## సర్వేపై ఎన్యుమరేటర్లకు శిక్షణ చేపట్టిన బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ బి.శరత్‌చంద్ర

**గండిపేట్(క్రైం మిర్రర్):** బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టనున్న సర్వేను విజయవంతం చేయాలని కార్పొరేషన్ కమీషనర్ బి.శరత్‌చంద్ర అన్నారు. సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ, కుల సర్వే కార్యక్రమంలో భాగంగా సోమవారం షాదాన్ కళాశాలలో ఎన్యుమరేటర్ల శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ శిక్షణలో ఎస్‌జీటీ టీచర్లు, ఇప్పటి వరకు శిక్షణ పొందిన ఎన్యుమరేటర్లు హజరైయ్యారు. ఈ సందర్భంగా వారికి పలు సూచనలు, సలహాలు అందజేశారు. సూపర్‌వైజర్ ఆఫీసర్స్, ఎన్యుమరేటర్లకు సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నియమాలు వివరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈఈ జి.యాదయ్య, ఏఈఈ రాజ్‌కుమార్, మేనేజర్ ఈ.మంజులత, టిపిఎస్ జి.వాణి, ఆర్ఐ కె.శివకుమార్, టిఎంసి ఎస్.శ్రీలత, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మహాత్మ గాంధీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాలలో స్పెషల్ క్యాంప్ ప్రోగ్రాం






**గండిపేట్(క్రైం మిర్రర్):** విద్యార్థులు చదువుతో పాటు సామాజిక సేవలో భాగస్వాములు కావాలని మహాత్మ గాంధీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి.చంద్రమోహన్ అన్నారు. కళాశాల విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ సహకారంతో మహరాజ్‌పేట్ గ్రామంలో స్పెషల్ క్యాంప్ నిర్వహించారు. ఈ క్యాంప్ వారం రోజుల పాటు కోనసాగుతుందని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ జి.బాల్‌రెడ్డి వివరించారు. ఈ క్యాంప్‌ను ప్రిన్సిపల్ డాక్టర్ జి.చంద్రమోహన్‌రెడ్డి 50 మంది ఎన్ఎస్ఎస్ విద్యార్థులతో ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులతో వారం రోజుల పాటు సాగే ఈ కార్యక్రమంలో రోజుకు ఒక సామాజిక అంశం ద్వారా మీరు ఎంతో నేర్చుకుంటారన్నారు. మొదటి రోజు గ్రామంలోని జన జీవనం ఎలా ఉంది, వారి ఆర్థిక అవసరాలకు ఏ విధంగా పనిని చేస్తున్నారు అనే అంశం మీద సాగుతుందని తెలిపి ఇది మీ జీవితంలో ఒక మంచి మార్పును తీసుకువస్తుందన్నారు. తరగతి గదిలోవి, నిజ జీవితంలోని తరతమ్యలను ఎలా చేదించుకోవాలో అర్థం అవుతందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, వార్డు సభ్యులు, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబానికి జర్నలిస్ట్ ఆర్థిక సహాయం

**కేశంపేట,(క్రైమ్ మిర్రర్): మండల కేంద్రానికి చెందిన**

లిక్కీ శంకరయ్య, జూలపల్లి సుగుణమ్మ లు అకాల మరణం చెందారు. వారి కుటుంబానికి తమ వంతు సహాయంగా స్థానిక సీనియర్ జర్నలిస్టు గుండ్రాతి రమణ గౌడ్ మృతుల కుటుంబాలకు 5000 రూపాయల చొప్పున ఆర్థిక సహాయాన్ని అందజేసి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో రొయ్యల ఆంజనేయులు,పిల్లి మహేష్, శ్రీకాంత్, గుంటి అంజయ్య,జంగయ్య,రవి, లిక్కి శ్రీశైలం, మహేష్,జూలపల్లి అనసూయ, రొయ్యల అంజయ్య,జులపల్లి అంజయ్య, మంచే వెంకటయ్య, బైకని శేఖర్, కుక్కల యాదయ్య, భోగ దశరత్, చాపల కృష్ణయ్య, ఈరమోని రమేష్, జులపల్లి నారాయణ, జాలపల్లి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.



## రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్‌కు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన మైనార్టీ నాయకుడు బషీర్



**గండిపేట్(క్రైం మిర్రర్):** దీపావళి పండుగను పురస్కరించుకోని మైనార్టీ నాయకుడు బషీర్ సోమవారం రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా దీపావళి శుభాకాంక్షలు తెలిపి ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ తలారి మల్లేష్, కౌన్సిలర్ రామకృష్ణారెడ్డి, లక్ష్మీ శ్రీ, శ్రవణ్ కుమార్, నూర్ తదితరులు పాల్గొన్నారు

# ఈ నెల 8న జిల్లాలో సైన్స్ ఫెయిర్, యువజనోత్సవాలు

### జిల్లా యువజన క్రీడా అధికారి కీర్తి రాజ్వీరు



**మంచిర్యాల ప్రతినిధి(క్రైమ్ మిర్రర్):** బీ కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఈ నెల 8వ తేదీన ఉదయం 10 గం౹౹ల నుండి జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్, యువజనోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా యువజన క్రీడా అధికారి కీర్తి రాజ్వీరు ఒక ప్రకటనలో తెలిపారు. 15-29 సం?ల మధ్య వయస్సు గల బాలబాలికలు, యువతీ, యువకులు వివిధ విభాగాలలో పాల్గొనవచ్చని, వయస్సు ధృవీకరణ కొరకు ఆధార్కార్డు / మెమో నకలు ప్రతులతో హాజరు కావాలని తెలిపారు. యువజోనత్సవాలలో గ్రూప్ ఫోక్ డాన్స్, గ్రూప్ ఫోక్ సాంగ్, సోలో ఫోక్ డాన్స్, సోలో ఫోక్ సాంగ్, స్టోరీ రైటింగ్, పెయింటింగ్, హాండ్ రైటింగ్, టెక్స్టైల్స్, ఆగ్రో ప్రోడక్స్, పొయట్రీ, థమటిక్ ఇతర అంశాలు, సైన్స్ ఫెయిర్లో సైన్స్ మేళా పోటీలు / ఇన్వెన్షన్స్ ఇన్ సైన్స్ (గ్రూప్ / వ్యక్తిగతం), సోలార్, డాచ్స్ (గ్రూప్ / వ్యక్తిగతం) ఇతర అంశాలలో పోటీలు నిర్వహించడం జరుగుతుందని, ప్రతి మండలం నుండి 4 బృందాలు పాల్గొనవచ్చని తెలిపారు. యువజనోత్సవాలలో పాల్గొను వారు 9963539234, 9849550200లలో సంప్రదించవచ్చని, జిల్లాలోని బాలబాలికలు, యువతీ, యువకులు, జిల్లా కళాకారులు ఈ పోటీలకు అధిక సంఖ్యలో హాజరు కావాలని తెలిపారు.




## ఎన్టీఆర్ పాఠశాల , కళాశాలలో ... స్పోర్ట్స్ మీట్ అండ్ కల్చరల్ ఫెస్ట్

చేవెళ్ల (క్రైమ్ మిర్రర్ )మొయినాబాద్ మండలం హిమాయత్ నగర్ లోని ఎన్టీఆర్ పాఠశాల,జూనియర్ కళాశాలలో మూడు రోజుల పాటు జరిగే స్పోర్ట్స్ మీట్ అండ్ కల్చరల్ ఫెస్ట్ ప్రారంభోత్సవ ఫంక్షన్ లో నర్మదా ఐపీఎస్ డిప్యూటీ డైరెక్టర్ టీఎస్పీఎ, ఫెమస్ సినీ మ్యూజిక్ డైరెక్టర్ మాధవ పెద్ది సురేష్,మిస్ ప్రతిభ,మార్షల్ ఆర్ట్ ట్రైనర్ ముఖ్యఅతిధులుగా పాల్గొని విద్యార్థులను ఉత్తెజపరిచారు.ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ ట్రస్ట్ డా.ఎంవి రామారావు,డైరెక్టర్ వెంకటేశ్వరరావు,కాలేజీ ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు,పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్.జే రెడ్డి,స్టాఫ్,స్టూడెంట్స్,ఇతర పాఠశాల,కళాశాల నుండి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో చికిత్స పొందుతున్న జంపుల భవాస్ దాస్‌ను పరామర్శించిన యువ నాయకుడు కార్తీక్‌రెడ్డి



**గండిపేట్(క్రైం మిర్రర్):** గత కొన్ని రోజులుగా అనారోగ్యానికి గురైన బీఆర్ఎస్ నాయకుడు జంపుల భగవాన్ దాస్‌ను సోమవారం రాష్ట్ర యువ నాయకుడు కార్తీక్‌రెడ్డి పరామర్శించారు. మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని మోహన్‌రెడ్డినగర్‌కు చెందిన జంపుల భగవాన్ దాస్ ఎర్రగడ్డలోని ఈఎస్ఐ ఆసుపత్రిలో థైరాయిడ్ గడ్డతో బాధపడుతు చికిత్స పొందుతున్న జంపుల భగవాన్ దాస్‌ను కలుసుకోని ఈఎస్ఐ ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ రాధికతో మాగ్లాడి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని కార్తీక్‌రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో సనత్‌నగర్ కార్పొరేటర్ లక్ష్మీబాల్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్ ఎస్.వెంకటేష్, కొంపల్లి జగదీష్ నేత, అశోకుమార్, కార్తీక్‌ముదిరాజ్ తదితరులున్నారు.



## దొడ్డి కొమరయ్య విగ్రహావిష్కరణ పోస్టర్ ఆవిష్కరించిన మంత్రి

**నల్లగొండ క్రైమ్ మిర్రర్ :** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య విగ్రహావిష్కరణ,కురుమ యువ చైతన్య సమితి 5 వ వార్షికోత్సవం మహాసభ కు సంబంధించిన పోస్టర్ ను జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి,ప్రభుత్వ విప్ ఎంఎల్ఏ బిర్ల ఐలయ్య లు కురుమ నాయకులతో కలిసి పోస్టర్ ఆవిష్కరించారు.గోరిగే నరసింహ,కుండే వెంకటేష్,రావుల ఐలయ్య, బండారి శ్రీనివాస్ ,మందుల సత్యం,సైదులు,శేఖర్ పాల్గొన్నారు.

# సమగ్ర కుటుంబ సర్వే కు అందరు సహకరించాలి



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** ప్రభుత్వ ఆదేశాలను అనుసరించి బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ మరియు కుల సర్వే కు సంబంధించి కుటుంబాల గుర్తింపుకు ఈనెల 6 నుండి 18 వరకు చేపట్టే సమగ్ర కుటుంబ సర్వే కార్యక్రమంలో ఎను ఎన్యుమారేటర్లు ఇంటింటికి వెళ్లి చేపట్టే సర్వేకు గృహస్తులు అందరు సహకరించాలని బడంగ్ పేట మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సరస్వతి ఒక ప్రకటనలో తెలిపారు.

# ఫిర్యాదులపై ఆరోపణలపై స్పందించడం మరిచిన
# బడంగ్పేట్ కార్పొరేషన్ పాలకమండలి

**కార్పొరేషన్ పరిధిలో జోరుగా అనధికారిక అక్రమ నిర్మాణాలు**

**కమిషనర్ కు మేయర్ కు డిప్యూటీ మేయర్ కు అవినీతి కనిపించడం లేదా**

**మీపై వస్తున్న ఆరోపణలకు పత్రిక ముఖంగా వివరణ ఇవ్వాలి**

**అన్యాయాలపై ప్రశ్నించాల్సిన బాధ్యత పత్రిక రంగంపై కూడా ఉన్నది : చెరుకుపల్లి వెంకటరెడ్డి**



బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) బడంగ్పేట్ కార్పొరేషన్ పరిధిలో ఎన్నో అవినీతి అక్రమ కార్యక్రమాలపై ఫిర్యాదులు వస్తున్న, మా బాధ్యతగా ప్రశ్నిస్తున్న కూడా ఇప్పటివరకు బడంగ్పేట్ కార్పొరేషన్ పాలకమండలి నిమ్మకు నిరెత్తినట్టుగా వ్యవహరించడం వలన ఈ అవినీతిలో కూడా పాలకమండలి పాత్ర ఉన్నట్టు తెలుస్తుందని తెలిపిన బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకటరెడ్డి. కార్పొరేషన్ పరిధిలో జరుగుతున్న అవినీతి పై పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చెరుకుపల్లి వెంకటరెడ్డి మాట్లాడుతూ కార్పొరేషన్ పరిధిలోని బడంగ్పేట్ నుండి ఆదిభట్ల టిసిఎస్ వెళ్లే రేడియల్ రోడ్ నెంబర్ 26ను 100 ఫీట్లకే పరిమితం చేస్తూ చేసిన తీర్మానానికి ఆమోదముద్ర ఉన్నదా తెలపాలని, దీనివలన రోడ్డును 100 ఫీట్లకే పరిమితం చేస్తూ భారీ నిర్మాణాలు జరుగుతున్నాయని నేను గతంలోనే కమిషనర్ కి మేయర్ కి ఫిర్యాదు చేసిన ఇప్పటివరకు స్పందించడం లేదని,100 నుండి 120 గజలలో నిర్మాణాలు చేపట్టే చిరుద్యోగ చిన్న వ్యాపారుల నుండి పర్మిషన్ పేరిట 1,50,000 తీసుకుంటున్నారని అదే మెయిన్ రోడ్లో నాలుగైదు అంతస్తులు బిల్డింగ్ లు కడుతున్న వాటికి అసలు పర్మిషన్లు ఉన్నాయా ఉంటే వాటి నుండి నుండి పర్మిషన్ పేరిట ఎన్ని డబ్బులు తీసుకున్నారో బహిర్గతం చేయాలని, కార్పొరేషన్ కార్యాలయానికి కూత వేటు దూరంలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలతో కార్పొరేషన్కు లభించే ఆదాయానికి గండి కొడుతున్నారని దీనిపై పత్రిక ముఖంగా వివరణ ఇవ్వాల్సిన బాధ్యత మేయర్ పై ఉన్నదని తెలుపుతూ ఇక్కడ జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై గతంలో కలెక్టర్ ఆఫీసులో, సిడిఎంఏ ఫిర్యాదు చేశామని దీనిపై రిపోర్టు ఇవ్వాలని కార్పొరేషన్ కార్యాలయం అధికారులను ప్రశ్నించిన ఇప్పటివరకు దానికి జవాబు ఇవ్వలేదని అంతేకాకుండా గత ప్రభుత్వంలో మేయర్ అప్పటి మంత్రి కలిసి ఇక్కడ వరద ముప్పు నివారణ కోసం ఎస్ఎన్డిపి పేరిట కోట్ల నిధులు తెచ్చి వరద ముప్పునకు శాశ్వత పరిష్కారం చేస్తామని తెలపడంతో అందరూ స్వాగతించారని ఎగువ నుండి దిగువకు వెళ్లే నీటి మార్గంపై ఏనాడైనా పై అధికారులకు వివరణతో కూడిన లెటర్ ఇచ్చారా అని ప్రశ్నిస్తూ దానిని వదిలేసి తాత్కాలిక పనులతో సరిపెడుతున్నారని విమర్శించారు.



## (మాగి)గాయత్రి షుగర్ ఫ్యాక్టరీలో ప్రారంభమైన చెరుకు క్రాసింగ్

**నిజంసాగర్ క్రైమ్ మిర్రర్ న్యూస్:** 2024-2025 సీజన్ లో 4లక్షల మెట్రిక్ టన్నుల చెరుకు క్రాసింగ్ లక్ష్యంగా పెట్టుకున్నామని గాయత్రి షుగర్ ఫ్యాక్టరీ వైస్ ప్రెసిడెంట్ టి. వేణుగోపాలరావు అన్నారు.సోమవారం నిజంసాగర్ మండల కేంద్రంలోని మాగి గ్రామ సమీపాన గల గాయత్రి షుగర్ ఫ్యాక్టరీ లో ప్రత్యేక పూజలు నిర్వహించి చెరకు క్రాసింగ్ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...రైతుల వద్ద ఇప్పటికే 3200 హెక్టర్ ల చెరుకు పంటకు యజమాన్యం అగ్రిమెంట్ చేసుకున్నారని,రోజుకు 3500 టన్నుల చెరకు క్రాసింగ్ సామర్థ్యంతో కార్మగారన్ని ఏర్పాటు చేశామని అన్నారు.ఈ కార్యక్రమంలో గాయత్రి షుగర్ ఫ్యాక్టరీ యజమాన్యం,కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## బాణాసంచా నిషేధాన్ని ఎందుకు అమలు చేయలేదు



**న్యూఢిల్లీ :** ఢిల్లీలో వాయు కాలుష్యం పెరగడంపై ఢిల్లీ సర్కారుపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. పత్రికల్లో వస్తున్న వార్తలను చూస్తే.. ఢిల్లీలో బాణాసంచా నిషేధం అమలు కాలేదని అనిపిస్తోందని పేర్కొంది. ఇందుకు సంబంధించి సమాధానం చెప్పాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. బాణాసంచా నిషేధంపై ఢిల్లీ ప్రభుత్వం కీలక చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసింది. దీపావళి నుంచి ఢిల్లీ నగరంలో కాలుష్యం విపరీతంగా పెరిగింది. దాంతో జనం తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. శ్వాసకోశ సమస్యలు, కళ్లు ఎర్రబారడం, చికాకు తదితర సమస్యలతో బాధపడుతున్నారు. ప్రస్తుతం నగరంలోని చాలా ప్రాంతంలో గాలి నాణ్యత సూచి 400 మార్క్ని దాటింది. పెరుగుతున్న కాలుష్యాన్ని దృష్టిలో పెట్టుకొని డిసెంబర్ 2, 2016న ఎంసీ మెహతా వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసులో సుప్రీంకోర్టు చారిత్రాత్మక తీర్పును ఇచ్చింది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఢిల్లీలో గ్రాప్ పాలసీని అమలులోకి తీసుకువచ్చారు. చలికాలంలో వాతావరణ కాలుష్యాన్ని తగ్గించేందుకు ఇందులో పలు నిబంధనలు ఉన్నాయి. ఇందులో బాణాసంచాపై నిషేధం సైతం ఉన్నది. వాయు కాలుష్యంపై ఢిల్లీ ప్రభుత్వంపై సుప్రీంకోర్టు సోమవారం తీవ్ర వ్యాఖ్యలు చేసింది. బాణాసంచా నిషేధాన్ని ఎందుకు అమలు చేయడం లేదని సుప్రీంకోర్టు ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. నిషేధం ఉంటే పటాకులు ఎలా పేల్చారు? వీలైనంత త్వరగా సమాధానం ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోర్టు ఆదేశించింది. దేశ రాజధాని ఢిల్లీలో వాయుకాలుష్యం పెరిగిపోవడంతో మార్నింగ్ వాక్ చేయడం మానేస్తున్నట్లు సీజేఐ చంద్రచూడ్ గురువారం వ్యాఖ్యానించారు. శ్వాసకోశ వ్యాధులను నివారించడానికి ఇంట్లోనే ఉండటమే మంచిదని, ఉదయాన్నే బయటకు వెళ్లకుండా ఉండాలని డాక్టర్ సలహా ఇచ్చారన్న ఆయన.. వాయుకాలుష్యం పెరుగుతుండడంపై ఆందోళన వ్యక్తం చేశారు.

## విదేశాలలో సత్తా చాటిన తెలంగాణ బిడ్డ రోహిత్ గౌడ్

**ప్రపంచస్థాయిలో 5వ.స్థానంలో చోటు దక్కించుకున్న రోహిత్ గౌడ్**

**నేటి యువత శారీరక దృఢత్వంలో దృష్టి పెట్టాలి : రోహిత్**






**మహేశ్వరం ప్రతినిధి (క్రైమ్ మిర్రర్):** ఆదివారం ఆస్ట్రేలియా కెనబెరా లో జరిగిన ప్రపంచ ఐ కాంపిట్ నేచరల్ (ఐ సి ఎన్) పోటీలల్లో సత్తా చాటిన తెలంగాణ యువకుడు అక్కి రోహిత్ గౌడ్ (24) పోటిల్లో పాల్గొన్న మొదటిసారి టాప్ 5 లో చోటు దక్కించుకున్న అక్కి రోహిత్ గౌడ్. వివరాలకు వెళ్తే రోహిత్ గౌడ్ స్వస్థలం బాలాపూర్ గ్రామం లోని సాయినగర్ గత రెండు సంవత్సరాల నుండి ఐసీన్ లో పోటీ కోసం సిద్ధం అవుతున్న రోహిత్ ఆదివారం ఆస్ట్రేలియా కెనబెరలో జరిగిన ఐ సి ఎన్ పోటీలలో వివిధ దేశాల నుండి వచ్చిన ఆటగాళ్లతో పోటీలలో పాల్గొన్నారు అందులో తెలంగాణ యువకుడు అక్కి రోహిత్ గౌడ్ ఇండియా నుండి సారద్యం వహించి మొదటి 5 స్థానాల్లో 5 వ స్థానం లో ఉండడం చాలా గొప్ప విషయం అని అన్నారు,ప్రపంచ స్థాయి పోటీలలో మన తెలుగు వాడు సత్తా చాటడం హర్షించ తగ్గ విషయం.ఈ సందర్భంగా రోహిత్ గౌడ్ మాట్లాడుతూ నేటి యువత శారీరక దృఢత్వం పై ద్రుష్టి సాధించాలని శారీరక దృఢత్వం ఉంటే మానసిక ఉల్లాసం కూడ ఎదుగుదల ఉంటుందని అక్కి రోహిత్ గౌడ్ తెలిపారు.

## తిరుమలలో అంబటిరాంబాబు హల్చల్

**జగన్ బ్యాడ్జీతో శ్రీవారిని దర్శించుకున్న రాంబాబు**

**చూసీచూడనట్టుగా వ్యవహరించిన భద్రతా సిబ్బంది**

తిరుమల: మాజీ మంత్రి, వైసీపీ నేత అంబటి రాంబాబు తిరుమలలో హల్చల్ చేశారు. సోమవారం తిరుమల శ్రీవారిని దర్శించుకునేందుకు వచ్చారు మాజీ మంత్రి. అయితే శ్రీవారి దర్శించుకునే సమయంలో ఆయన ప్రవర్తించిన తీరు భక్తులకు కూడా ఆగ్రహం తెప్పించింది. తిరుమలలో ఉన్న సంప్రదాయాలను పట్టించుకోకుండా అంబటి శ్రీవారిని దర్శించుకోవడం ఇప్పుడు హాట్టాపిక్గా మారింది. మాజీ మంత్రి అంబటి రాంబాబు ఉదయం తిరుమల శ్రీవెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. అయితే జగన్ బ్యాడ్జ్తో శ్రీవారి ఆలయం వద్ద అంబటి హల్చల్ చేశారు. అయితే తిరుమలలో రాజకీయ పార్టీల జెండాలు, బొమ్మలతో రావడం నిషేధం. కానీ ఈ రూల్ను పట్టించుకోకుండా మాజీ మంత్రి శ్రీవారిని దర్శించుకున్నారు. అయితే అంబటి విషయంలో భద్రతా సిబ్బంది కూడా చూసీచూడనట్టుగా ఉండటం ఆశ్చర్యానికి గురిచేస్తోంది. బ్యాడ్జ్తోనే వైకుంఠం గుండా ఆలయంలోకి ప్రవేశించి స్వామి వారిని ఆయన దర్శించుకున్నప్పటికీ భద్రతా సిబ్బంది పట్టించుకోలేదు.

### ఆదాయా మార్గాలపై ప్రభుత్వం దృష్టి: భట్టి నేతృత్వంలో ఉపసంఘం భేటీ

హైదరాబాద్:నిధుల సమీకరణపై మంత్రివర్గ ఉపసంఘం సమావేశమైంది. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధ్యక్షతన దీన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మంత్రులు శ్రీధర్బాబు, ఉత్తమ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఖజానాకు అదనపు నిధుల సమీకరణపై సమావేశంలో చర్చించారు. సంబంధిత శాఖల అధికారులతో ఉపసంఘం చర్చలు సాగాయి. రాష్ట్రంలో ఆదాయం తగ్గడంతో పాటు అప్పులు పెరుగుతున్నాయి. అలాగే పథకాల అమలుకు కూడా నిధులు వెచ్చించాల్సి వస్తోంది. దీంతో రాబడి పెంచుకునే మార్గాలపై అన్వేషిస్తున్నారు.

## మరాఠా సోలాపూర్ సెంట్రల్ అసెంబ్లీ విత్ 'డ్రా'లో పద్మశాలి సంఘం రాజకీయ చాణక్య...

**భాజపా నేతకు పోటీగా ఉన్న పద్మశాలి అభ్యర్థిని పోటీ నుంచి విరమింపజేసి, పద్మశాలి అభ్యర్థి గెలుపుకు బాటలు...**

**అఖిలభారత నేత బోల్ల శివశంకర్ రాజనీతికి మహారాష్ట్ర ప్రజలంతా జై జైలు..**

**మరాఠా ఎన్నికల్లో ముగ్గురి పద్మశాలి నేతలను గెలిపించడమే మా ప్రధాన లక్ష్యం.... బొల్ల కందగట్ల...**

**పద్మశాలి అభ్యర్థుల గెలుపు కోసం తెలంగాణ రాష్ట్ర ప్రజల విస్తృత ప్రచారం..**





**మహారాష్ట్ర, సోలాపూర్, క్రైమ్ మిర్రర్ :** మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో సోలాపూర్ సెంట్రల్ అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థిగా పద్మశాలి సమాజానికి చెందిన దేవేందర్ కొటే కు టికెట్ ఖరారు అయింది.. ఇదే అసెంబ్లీ బిజెపి అభ్యర్థిగా పోటీ పడ్డ పద్మశాలి నేత శ్రీనివాస్ సంగ.. బిజెపి టికెట్ రాకపోవడంతో ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీలో నిలిచారు. దీంతో విషయం తెలుసుకున్న అఖిలభారత పద్మశాలి సంఘం రాజకీయ విభాగం జాతీయ అధ్యక్షులు బోల్ల శివ శంకర్, కందగట్ల స్వాములు రాజకీయ చాణక్యంతో బిజెపి టికెట్ కోసం పోటీపడి ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీలో ఉన్న పద్మశాలి సంఘం నేత శ్రీనివాస్ సంగ ను కలిసి పద్మశాలి సమాజం, పద్మశాలి సంఘ అభ్యర్థి గెలుపు కోసం బరిలో వున్నా నేతను విత్ డ్రా చేసుకునే విధంగా అతనితో సుదీర్ఘ మంతనాలు జరిపి అతనికి రాజకీయ భరోసా కల్పించి అసెంబ్లీ ఎన్నికల్లో విజయం కోసం పనిచేసే విదంగా కోరారు. దీంతో సోలాపూర్ యావత్ పద్మశాలి సమాజం హర్షం వ్యక్తం చేశారని తెలిపారు.. పద్మశాలి సమాజంలో ఇద్దరు వ్యక్తులు పోటీ పడితే సోలాపూర్ సెంట్రల్ నియోజకవర్గంలో పద్మశాలి సమాజంలో ఉన్న లక్ష ఓట్లు చీలిపోకూడదని వారుకోరారు. వేరే పార్టీ వ్యక్తులు గెలిచే ప్రమాదం ఉండడంతో. అఖిలభారత జాతీయ నేతలు ఇద్దరి మధ్య రాజకీయ సయోధ్య కుదుర్చు రాజకీయంగా మొదటి విజయం సాధించారు.. దీంతో సోలాపూర్ సెంట్రల్ నియోజకవర్గంలోని పద్మశాలి ప్రజలంతా జాతీయ నేతలు. బొల్లా శివ శంకర్ రాజనీతిపై ప్రశంసల వర్షం కురిపించారు.. పాత కార్ల జరగబోయే పద్మశాలి ఎన్నికల్లో అఖిలభారత నేతలు ముందుండి పద్మశాలి నేత దేవేందర్ కోటేను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సోలాపూర్ పద్మశాలి సమాజం అఖిలభారత పెద్దలకు విన్నవించారు.. మహారాష్ట్ర సోలాపూర్ ఎన్నికల్లో రాజకీయ చతురతతో చక్రం తిప్పిన పద్మశాలి సంఘం నేతలను తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం సమాజమంతా అభినందనలు తెలుపుతూ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా బొల్ల శివ శంకర్ మాట్లాడుతూ మహారాష్ట్ర మరాఠా మహాసంగ్రామంలో ముగ్గురు పద్మశాలి నేతలకు ఎమ్మెల్యే టికెట్లు ఖరారు అయ్యాయని, సోలాపూర్ సెంటర్ నియోజకవర్గం బిజెపి అభ్యర్థిగా దేవేందర్ కోటే, నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నేషనల్ కాంగ్రెస్ పార్టీ, కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి అభ్యర్థిగా ముగ్గురు అభ్యర్థులు పోటీలో నిలిచారు. వారి గెలుపు కోసం తెలంగాణ రాష్ట్రం నుండి పెద్ద ఎత్తున తరలివచ్చిన కుల సంఘం నేతలు వారి గెలుపు కోసం విస్తృత ప్రచారం నిర్వహించనున్నామని, ముగ్గురు అభ్యర్థుల గెలిపే ధ్యేయంగా అఖిలభారత పద్మశాలి సంఘం రాజకీయ విభాగం ఉమ్మడి ప్రణాళికతో ముందుకు వెళుతుందని సంఘ పెద్దలు బొల్ల శివ శంకర్ కందగట్ల స్వామీలు స్పష్టం చేశారు.. ముగ్గురు అభ్యర్థులను గెలిపించుకొని మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో మన పద్మశాలీల సత్తా చాటుదామని యావత్ పద్మశాలి సమాజానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత పద్మశాలి సంఘం యువజన విభాగం అధ్యక్షులు అవ్వారి భాస్కర్, తెలంగాణ ప్రాంత పద్మశాలి రాష్ట్ర మీడియా అధ్యక్షులు బొమ్మ అమరేందర్, అఖిల భారత పద్మశాలి సంఘం సెక్రటరీ తుకేష్ బైరి తదితరులు నేతలు పాల్గొన్నారు.



# పకడ్బందీగా పాస్‌వర్డ్

## ఆర్థిక మోసాలకు చెక్ పెట్టండిలా


**పాస్‌వర్డ్‌లు అనేవి ఎంతో కీలకం. ముఖ్యంగా ఆర్థికపరమైన లావాదేవీల్లో వీటి ప్రాధాన్యత చాలా ఎక్కువ. అలాంటి ఈ పాస్‌వర్డ్‌ల విషయంలో ఏమాత్రం ఏమరుపాటుగా ఉన్నా భారీ నష్టాలు తప్పవు. అందుకే పాస్‌వర్డ్‌ల నిర్మాణం, దాని భద్రత అంశంలో ఈ జాగ్రత్తలు తీసుకోవాలని నిపుణులు సలహా ఇస్తున్నారు. అవేంటో చూస్తే..**

మొబైల్/ఇంటర్నెట్ బ్యాంకింగ్ పాస్‌వర్డ్‌లను ఎవరితోనూ పంచుకోవద్దు. ఒకవేళ తప్పనిసరి పరిస్థితుల్లో కుటుంబ సభ్యులు, బంధువులు, మిత్రులకు చెప్పాల్సి వస్తే.. సదరు లావాదేవీ పూర్తయిన వెంటనే కొత్త పాస్‌వర్డ్‌ను మార్చుకోవాలి.

- అత్యంత క్లిష్టతరంగా, ఎవరి ఊహలకు అందనివిధంగా ఈ పాస్‌వర్డ్‌ల నిర్మాణం ఉంటే మంచిది. డిక్షనరీ వర్డ్స్‌ను వాడటం వల్ల పాస్‌వర్డ్‌లను సైబర్ మోసగాళ్లు ఊహించే వీలున్నది.
- మాతృ భాషకు చెందిన అక్షరాలు లేదా మీకు మాత్రమే తెలిసిన తేదీలు, రకరకాల చిహ్నాలను పెట్టుకోవాలి. అప్పుడే డీ కోడింగ్‌కు కష్టమవుతుంది.
- ప్రతీ 3 లేదా 6 నెలలకోసారి పాస్‌వర్డ్‌లను మారిస్తే ఉత్తమం. సుదీర్ఘకాలంపాటు ఒకే పాస్‌వర్డ్‌ను వాడటం వల్ల సైబర్ మోసగాళ్లబారినపడే ప్రమాదం పొంచి ఉంటుంది.
- కనీసం 16 అక్షరాలతో పాస్‌వర్డ్ ఉండాలి. పాస్‌వర్డ్ ఎంత పెద్దదైతే దాన్ని కనిపెట్టడం మోసగాళ్లకు అంత కఠినమవుతుందనే విషయం గుర్తుంచుకోండి.
- ఉచిత వైఫైలను వాడరాదు. ఎయిర్‌పోర్ట్, రైల్వే స్టేషన్, హోటళ్లలో ఫ్రీగా వస్తుందని ఉపయోగిస్తే మీ ఇంటర్నెట్ బ్రౌజింగ్ ఇతరులకు తెలిసే వీలున్నది. ఈ సమయంలో ఆర్థిక లావాదేవీలను అస్సలు జరుపవద్దు. పిన్ నెంబర్లను హ్యాకర్స్ సులభంగా పసిగట్టగలరు.
- పాస్‌వర్డ్‌లను మొబైల్ ఫోన్లలో సేవ్ చేసుకోవద్దు. ఫోన్ హ్యాక్ అయినప్పుడు అందులోని విలువైన డాటా కూడా దొంగతనానికి గురవుతుంది.

# ఆర్థిక క్రమశిక్షణ లేకపోతే అంతే సంగతి..

**ప్రతీ ఒక్కరికీ ఆర్థిక క్రమశిక్షణ చాలా అవసరం. అయితే అది లేక కొందరు, అది ఉన్నప్పటికీ అవగాహన లేక తప్పుడు నిర్ణయాలు తీసుకొని మరికొందరు పెద్ద ఎత్తున మూల్యం చెల్లించుకుంటున్నారు. మరి నిపుణులేమంటున్నారో చూద్దాం.**



### అవగాహనతో..

ప్రతీదానిపై అవగాహన ఉంటేనే లాభమైనా.. విజయమైనా దక్కుతుంది. ముఖ్యంగా ఎలాంటి అవగాహన లేకుండా, విచారణ చేయకుండా తొందరపడి నేరుగా స్టాక్స్‌లో పెట్టుబడులు పెట్టడం నష్టాలకు దారితీయవచ్చు. స్టాక్ మార్కెట్లపై విశ్లేషణ చేసి, పూర్తిగా రిసెర్చ్ చేశాకే ఓ నిర్ణయానికి రావడం ఉత్తమం. ఈక్విటీ మార్కెట్లపై అవగాహనను పెంచుకోవడానికి అసలు సమయమే లేని చిన్న మదుపరులు ఈ పెట్టుబడులకు దూరంగా ఉండటమే లాభదాయకం. అయితే మ్యూచువల్ ఫండ్స్ ద్వారా స్టాక్ మార్కెట్లలో పెట్టుబడులకు దిగడం ఒకింత తెలివైన పనేనని నిపుణులు చెప్తున్నారు. అయినప్పటికీ మీకొచ్చే ఆదాయం మార్కెట్ ఒడుదొడుకులకు లోబడే ఉంటుందన్నది మరువద్దు. మొత్తానికి ఎక్స్‌పర్ట్స్ సలహాలతో ముందుకెళ్తేనే ప్రయోజనం.

### అతితో అనర్థాలే..

కొందరు ఏం చేసినా అపరిమిత స్థాయిలోనే ఉంటుంది. ఈ క్రమంలోనే విపరీతంగా స్టాక్స్‌ను కొంటూంటారు. అలాగే ఫండ్స్‌నూ అదేస్థాయిలో రకరకాల పెట్టుబడి సాధనాల్లోకి మళ్లిస్తూ ఉంటారు. అయితే వైవిధ్యం అనేది వ్యూహమే అయినా.. ఒక మోతాదు దాటితే దుష్పరిణామాలకే దారితీస్తుంది. ఓ సర్వే ప్రకారం మీ పోర్ట్‌ఫోలియోలో వివిధ రంగాల నుంచి 15-20 శాతం స్టాక్స్.. మీకున్న రిస్క్‌ను తగ్గిస్తుంది. ఇంతకు మించితే ఎటువంటి లాభమూ దక్కదు. కాబట్టి స్టాక్స్ కొనుగోలు, నిధుల మళ్లింపుల్లో అతి పనికిరాదు.

### బీమాను మరువద్దు

ప్రతీది పన్ను కోణంలో చూడవద్దు. పెట్టుబడులైనా, బీమా అయినా పన్ను మినహాయింపులను దృష్టిలో పెట్టుకుని నిర్ణయాలు తీసుకోవద్దు. ముఖ్యంగా బీమా పాలసీల విషయంలో ఈ రకమైన ఆలోచన శ్రేయస్కరం కాదు. ఎందుకంటే పన్ను మినహాయింపుల కోసం బీమా పాలసీలను తీసుకుంటే.. కావాల్సిన ప్రయోజనాలను మీరు కోల్పోవాల్సి వస్తుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. మనకు అవసరమైన బీమాలో భాగంగానే పన్ను ప్రయోజనాలు దక్కాలిగానీ.. మొత్తం పాలసీనే నిరుపయోగంగా మార్చవద్దని హితవు పలుకుతున్నారు. అలాగే సమగ్రరీతిలో కవరేజీ ఉన్న పాలసీలనే తీసుకోవాలని సూచిస్తున్నారు. ఒకటికి మించి బీమా పాలసీలుంటే మంచిదే అయినప్పటికీ.. మీమీ ఆర్థిక అనుకూలతలనూ పరిగణనలోకి తీసుకుని నిర్ణయం తీసుకోవడం ఉత్తమం.

### రుణ భారం

అవసరమున్నా, లేకున్నా నేడు చాలామంది మితిమీరిన రుణ భారాన్ని తలకెత్తుకుంటున్నారు. బ్యాంకింగ్, నాన్-బ్యాంకింగ్ సంస్థల నుంచి వస్తున్న ఆఫర్లతో కొందరు.. క్రెడిట్ కార్డు సంస్థల నుంచి వస్తున్న ప్రకటనలతో మరికొందరు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు. దీనివల్ల జీవితంలో రాజీపడి బ్రతకాల్సిన దుస్థితి ఏర్పడుతున్నది. కాబట్టి అప్పుచేసి పప్పుకూడు ఎప్పటికీ మంచిది కాదని నిపుణులు సూచిస్తున్నారు. ముఖ్యంగా ఆదాయ-వ్యయాల మధ్య అంతరాలను తెలుసుకొని జీవించాలంటున్నారు. అనవసరపు కోర్కెలను తీర్చుకోవడానికి చేసే అప్పులు.. మున్ముందు గృహ రుణం వంటి కీలక లక్ష్యాల సాధనను ఆంటకపర్చే వీలుకూడా లేకపోలేదు. కాబట్టి అప్పుల విషయంలో జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది.

### చివరగా..

ప్రతి ఒక్కరూ తమ ఆర్థిక స్థోమతను తెలుసుకొని ప్రవర్తించాలి. ప్రధానంగా ఇటీవలి కాలంలో అన్ని రంగాల్లో స్థిరత్వం లోపించింది. ఉద్యోగాలను కోల్పోవాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. అందుకే కనీసం 6 నెలల అవసరాలు తీరేలా అత్యవసర నిధి ఉండాలి. సురక్షితమైన పెట్టుబడులకు పెద్దపీట వేస్తూనే.. పొదుపునకూ ప్రాధాన్యత ఇవ్వాలి. వీలుంటే రుణ భారాన్ని తగ్గించుకోవాలి. అవసరం మేరకే ఖర్చులుండాలి. విస్తృత శ్రేణి ఆరోగ్య, జీవిత బీమా పాలసీలను తీసుకోండి. అడ్డగోలు రాబడులనిచ్చే మోసపూరిత స్కీములకు దూరంగా ఉండండి. తొందరపాటుతో కాకుండా ఓ ప్రణాళికతో ముందుకెళ్తే విజయాలు సొంతమవుతాయి.

### పొదుపుతోనే రక్ష

పొదుపును ఎప్పుడూ అశ్రద్ధ చేయవద్దు. ప్రతీ వ్యక్తికి ఉండాల్సిన ఆర్థిక క్రమశిక్షణలో తెలివైన పెట్టుబడులకు ఎంత ప్రాధాన్యత ఉంటుందో.. పొందికైన పొదుపునకూ అంతే స్థానం ఉంటుంది. యుక్త వయస్సు నుంచే సేవింగ్స్‌ను అలవాటు చేసుకుంటే ఆకర్షణీయ లాభాలను పొందవచ్చు. ముఖ్యంగా అనుకోని ఖర్చులను తేలిగ్గా అధిగమించవచ్చు. ఇక నేటి యువతలో చాలామందికి కెరియర్ ప్రారంభంలోనే మంచి ఉద్యోగాలు, పెద్ద జీతాలు దక్కుతున్నాయి. అయితే క్రెడిట్ కార్డులు, ఖరీదైన మొబైల్ ఫోన్లు.. ఇలా లైఫ్‌ను ఎంజాయ్ చేయడంపైనే దృష్టి పెడుతున్నారు. కానీ అత్యవసర పరిస్థితుల కోసం సేవింగ్స్‌పై మాత్రం మొగ్గు చూపడం లేదు. కనుక పొదుపుపై నిర్లక్ష్య ధోరణి వీడాలి.

## వచ్చే ఏడాది కాలంలోనూ పసిడిలో రాబడులు



న్యూఢిల్లీ: సంవత్ 2081లోనూ (వచ్చే ఏడాది కాలంలో) బంగారం, వెండి ఇన్వెస్టర్లకు రాబడులు కురిపించనున్నాయి!. దేశ ఆర్థిక వ్యవస్థలో సానుకూల వృద్ధికి తోడు, అనిశ్చితుల్లో సురక్షిత సాధనంగా ఉన్న గుర్తింపు బంగారంలో ర్యాలీకి మద్దతుగా నిలుస్తాయని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. సంవత్ 2080లో నిఫ్టీ 25 శాతం పెరగ్గా, బంగారం 30 శాతం రాబడులను ఇచ్చింది. "సంవత్ 2081 బంగారానికి అనుకూలంగా ఉంటుంది. కనీసం 10 శాతం రాబడులు ఇవ్వొచ్చు. దిగుమతి సుంకాల తగ్గింపు ప్రభావంతో కొనుగోళ్లు ఇదే మాదిరి కొనసాగితే గరిష్టంగా 15%-%18% రాబడులకూ అవకాశం ఉంటుంది. ఒకవేళ దిగుమతులపై సుంకాలు పెంచితే బంగారం పనితీరు 15 శాతాన్ని మించొచ్చు. స్థిరమైన వడ్డీ రేట్ల వాతావరణం సైతం బంగారం ఎగువవైపు ర్యాలీకి మద్దతుగా నిలుస్తుంది"అని ఎల్‌కేపీ సెక్యూరిటీస్ కమోడిటీస్ రీసెర్చ్ వైస్ ప్రెసిడెంట్ జతీన్ త్రివేది తెలిపారు. సంవత్ 2080లో వెండి ధర 40% ర్యాలీ చేసిందని, రాబడుల్లో స్థిరమైన ధోరణి కొనసాగుతుందని అన్నారు.

## 85 లక్షల ఖాతాలపై నిషేధం!.. వాట్సాప్ కీలక నిర్ణయం




ప్రముఖ మెసేజింగ్ యాప్ 'వాట్సాప్' సెప్టెంబర్ నెలలో భారతదేశంలోని 85 లక్షల కంటే ఎక్కువ ఖాతాలను నిషేధించినట్లు తెలిపింది. ఇందులో సుమారు 16,58,000 ఖాతాలపైన ఎలాంటి ఫిర్యాదులు లేకపోయినప్పటికీ.. ఐటీ రూల్స్ ఉల్లంఘించిన కారణంగా చర్యలు తీసుకుంది.భారతదేశంలో సుమారు 600 మిలియన్ల కంటే ఎక్కువ మంది వాట్సాప్ ఉపయోగిస్తున్నట్లు సమాచారం. నియమాలకు ఉల్లంఘించిన ఖాతాదారుల అకౌంట్లను వాట్సాప్ ఎప్పటికప్పుడు నిషేధిస్తూ ఉంది. ఇందులో భాగంగానే గత నెలలో భారీగా సంఖ్యలో ఖాతాలను నిషేధించింది. మోసం లేదా తప్పుడు సమాచారం చేరవేయడం.. వంటి చర్యలకు పాల్పడిన యూజర్లపైన వాట్సాప్ చర్యలు తీసుకుంటోంది. గత ఆగస్టు నెలలో కూడా వాట్సాప్ 84.58 లక్షల ఖాతాలను వాట్సాప్ నిషేదించింది.

## వర్చువల్ గలాక్సీ ఐపీవో బాట

న్యూఢిల్లీ: బీఎఫ్ఎస్ఐపై ప్రత్యేక దృష్టిపెట్టిన సాస్(ఎస్ఏఏఎస్) సేవల సంస్థ వర్చువల్ గలాక్సీ ఇన్ఫోటెక్ పబ్లిక్ ఇష్యూ సన్నాహాలు ప్రారంభించింది. ఇందుకు వీలుగా స్టాక్ ఎక్స్చేంజీ దిగ్గజం ఎన్ఎస్ఈ ఎమర్జ్‌కు ముసాయిదా ప్రాస్పెక్టస్‌ను దాఖలు చేసింది. ఐపీవోలో భాగంగా 66 లక్షల ఈక్విటీ షేర్లను తాజాగా జారీ చేయనుంది. నిధుల్లో రూ. 34 కోట్లు అదనపు అభివృద్ధి కేంద్రాల ఏర్పాటుకు, రూ. 19 కోట్లు ప్రస్తుత ప్రొడక్టుల ఆధునీకరణ, విస్తరణ తదితరాలకు వినియోగించనుంది. మరో రూ. 14 కోట్లు బిజినెస్ డెవలప్‌మెంట్, మార్కెటింగ్ కార్యకలాపాలపై వెచ్చించనుంది.కాగా.. జులైలో ప్రీఐపీవో నిధుల సమీకరణలో భాగంగా సుప్రసిద్ధ ఇన్వెస్టర్ల నుంచి రూ. 21.44 కోట్లు సమకూర్చుకుంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం(2024-25) తొలి ఆరు నెలల్లో(ఏప్రిల్%-%సెప్టెంబర్) రూ. 72 కోట్ల ఆదాయం, రూ. 19 కోట్ల నికర లాభం ఆర్జించింది.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
విలేకరులు కావలెను
క్రైమ్ మిర్రర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు సిటీ బ్యూరో, జిల్లా బ్యూరోలు, నియోజకవర్గం, మండలాలవారీగా అనుభవం కలిగిన రిపోర్టర్లు కావలెను.
ఆసక్తిగలవారు ఈ క్రింది నెంబరుకు సంప్రదించగలరు.
9393446188

## డ్రోన్ కొనుగోలుకు రూ.8 లక్షలు సాయం

మహిళా స్వయం సహాయక సంఘాలకు ఉపాధి కల్పించేలా కేంద్రం ప్రవేశపెట్టిన 'నమో డ్రోన్ దీదీ' పథకానికి సంబంధించి ప్రభుత్వం మార్గదర్శకాలు విడుదల చేసింది. ఈ పథకంలో నమోదు చేసుకున్న ఒక్కో సంఘానికి రూ.8 లక్షలు మేర సాయం చేయనున్నట్లు కేంద్రం ప్రకటించింది. 2024-26 ఆర్థిక సంవత్సరం వరకు ఈ పథకంలో భాగంగా సుమారు 14,500 మహిళా స్వయం సహాయక సంఘాలకు డ్రోన్లు అందించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నట్లు పేర్కొంది. వ్యవసాయం ఎంతో శ్రమతో కూడుకున్నది. టెక్నాలజీ సహాయంతో వ్యవసాయాన్ని సులువుగా చేసేందుకు వీలుగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. అందులో స్థానిక మహిళా స్వయం సహాయక సంఘాలను భాగం చేస్తోంది. వారికి డ్రోన్లు అందించి సరైన శిక్షణ ఇవ్వడంతో ఉపాధి కల్పిస్తోంది. అదే సమయంలో రైతులపై పనిభారం తగ్గినట్లవుతుందని కేంద్రం భావిస్తోంది. అందుకోసం 'నమో డ్రోన్ దీదీ' పథకాన్ని గతంలోనే ప్రారంభించింది.

# రైతులే దేశానికి వెన్నెముక

### పంటల ఎగుమతిపై నిబంధనలు మంచిది కాదు

### నేను ఏ పదవిలో లేను : మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు



**అమరావతి, (క్రైమ్ మిర్రర్):** విజయవాడ: పంటల ఎగుమతిపై నిబంధనలు మంచిది కాదని మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు తెలిపారు. జాతీయ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు మాట్లాడుతూ... తాను ప్రస్తుతం ఏ పదవిలో లేనని చెప్పారు. గతంలో మిల్లర్స్ అసోషియేషన్ సమస్యల పరిష్కారానికి కృషి చేశానని.. అందుకే పిలిచి ఉంటారని అన్నారు. దేశానికి వెన్నుముక రైతులు.. ఆ రైతులతో ఈ రంగానికి అవినాభావ సంబంధం ఉందని అన్నారు. మిల్లర్స్ రంగంలో నెలకొన్న సమస్యలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎప్పటికప్పుడు అసోసియేషన్ ప్రతినిధులతో మాట్లాడాలని చెప్పారు. సమస్యలు పరిష్కారం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని అన్నారు. రాత్రి, పగలు కష్టపడి పండించిన పంటను ఎగుమతి చేసేందుకు ఇబ్బందులు ఉండకూడదని చెప్పారు. ఏ వస్తువుల ఎగుమతిపై లేని నిబంధనలు.... ఒక్క పంటల ఎగుమతి పైనే ఎందుకని ప్రశ్నించారు. గత 10 రోజుల నుంచి తాను వైరల్ ఫివర్‌తో బాధపడుతున్నానని అన్నారు. కానీ ఈ అసోసియేషన్‌తో ఉన్న అవినాభావ సంబంధం వల్లే నేడు ఇక్కడికి రావడం జరిగిందని తెలిపారు. ఒక సమగ్ర భారత దేశాన్ని ఇక్కడ చూస్తున్నానని అన్నారు. వివిధ రాష్ట్రాల నుంచి పలువురు సభ్యులు వచ్చారని తెలిపారు. ఏ సమస్యలు ఉన్నాయో వాటికి పరిష్కార మార్గాలను సభ్యులు చర్చించుకోవాలని చెప్పారు. తాను

# ఏపీలో టెట్ ఫలితాలను విడుదల చేసిన మంత్రి లోకేశ్



**తూర్పుగోదావరి,, (క్రైమ్ మిర్రర్):** ఏపీలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) ఫలితాలు విడుదలయ్యాయి. మానవవనరుల శాఖ మంత్రి నారా లోకేశ్ సోమవారం ఉదయం ఫలితాలను విడుదల చేశారు. టెట్ ఫలితాలను వెబ్‌సైట్ ద్వారా తెలుసుకోవచ్చని నారా లోకేశ్ వెల్లడించారు. ఈ సందర్భంగా టెట్ అర్హత సాధించిన అభ్యర్థులకు ట్విట్టర్ వేదికగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా టెట్ కోసం 4,27,300 మంది దరఖాస్తు చేసుకున్నారు. అక్టోబర్ 3 నుంచి 21వ తేదీ వరకు టెట్ పరీక్షలు నిర్వహించగా.. 3,68,661 మంది హాజరయ్యారు. వీరిలో 1,87,256 (50.79 శాతం) మంది అర్హత సాధించారని మంత్రి నారా లోకేశ్ ట్విట్టర్ ద్వారా వెల్లడించారు. నిరుద్యోగులకు ఇచ్చిన మాట ప్రకారం త్వరలోనే మెగా డీఎస్సీ విడుదల చేస్తామని తెలిపారు.

## ఐఎఎస్ అధికారికి తృటిలో తప్పిన ప్రమాదం

### అదుపు తప్పి పంటపొలాల్లోకి దూసుకెళ్లిన కారు




**అమరావతి,, (క్రైమ్ మిర్రర్):** ఆంధ్రప్రదేశ్ కార్మికశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ వాణీ ప్రసాద్‌కు తృటిలో పెను ప్రమాదం తప్పింది. సూర్యాపేట జిల్లా మునగాల మండలం ఆకుపాముల వద్ద ఆమె ప్రయాణిస్తున్న కారు ఓ వాహనాన్ని ఓవర్‌టెక్ చేయబోయి ప్రమాదవశాత్తు పంటపొలాల్లోకి దూసుకెళ్లింది. అయితే, ప్రమాదం నుంచి ఆమె సురక్షితంగా బయటపడ్డారు. దీంతో భారీ ప్రమాదం తప్పినట్లయ్యింది. ప్రమాదం గురించి సమాచారం అందుకున్న కోదాడ ఆర్డీవో సూర్యనారాయణ సంఘటనా స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. సంఘటన జరిగిన తీరు గురించి ఆరా తీశారు. ఆమెను సూర్యాపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఇదిలా ఉండగా.. వాణీ ప్రసాద్ మొన్నటి వరకు తెలంగాణ కేడర్‌లో కొనసాగగా.. కేంద్ర ప్రభుత్వం ఆమెను ఏపీ కేడర్‌కు కేటాయించిన విషయం తెలిసిందే. ఆమె ఏపీ ప్రభుత్వంలో కార్మిక శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీగా పని చేస్తున్నారు.

## మహారాష్ట్ర ఎన్నికల్లో కీలక పరిణామం

### డీజీపీ రష్మీ శుక్లాకు బదిలీ వేటు



**అమరావతి, , (క్రైమ్ మిర్రర్):** ఎన్నికలకు ముందు మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో కీలక పరిణామం చోటు చేసుకున్నది. డీజీపీ రష్మీ శుక్లాను కేంద్ర ఎన్నికల సంఘం బదిలీ వేటు వేసింది. తక్షణం ఆదేశాలు అమలులోకి వస్తాయని కేంద్ర ఎన్నికల సంఘం ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది. కాంగ్రెస్ సహా రాజకీయ పార్టీల ఫిర్యాదు మేరకు ఎన్నికల సంఘం ఫిర్యాదు చేసింది. రష్మీ శుక్లా స్థానంలో వివేక్ ఫన్సాల్కర్‌కు తాత్కాలిక డీజీపీగా బాధ్యతలు అప్పగించారు. రష్మీ శుక్లా స్థానంలో సీనియర్ ఐపీఎస్ అధికారికి డీజీపీగా బాధ్యతలు అప్పగించాలని ఎన్నికల సంఘం మహారాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ఆదేశించింది. డీజీపీ నియామకం కోసం మంగళవారం మధ్యాహ్నంలోగా ముగ్గురు ఐపీఎస్ అధికారులతో కూడిన జాబితాను పంపాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ఆదేశించింది. ఇటీవల జరిగిన సమీక్ష సమావేశంలో సీఈసీ రాజీవ్ కుమార్ అధికారులు నిష్పక్షపాతంగా ఉండడంతో పాటు విధులను నిర్వర్తించే సమయంలో పక్షపాతంగా కనిపించకుండా చూసుకోవాలని హెచ్చరించారు. అక్టోబర్ 259న రాజీవ్ కుమార్ మహారాష్ట్రలో రాజకీయ ప్రేరేపిత నేరాలపై ఆందోళన వ్యక్తం చేశారు. ఆయా ఘటనలపై కఠిన చర్యలు తీసుకోవాలని డీజీపీ రష్మీ శుక్లాను ఆదేశించారు. ఇటీవల ఎన్సీపీ నేత బాబా సిద్ధిఖీ హత్య రాజకీయంగా సంచలనం సృష్టించింది. అక్టోబరు 12న బాంద్రా ఈస్ట్‌లో ముగ్గురు ముష్కరులు ఆయనను కాల్చి చంపిన విషయం తెలిసిందే.

# మహారాష్ట్రలో మొదలైన ఎన్నికల వేడి

### గెలుపే లక్ష్యం ప్రచారాలు... పోటీ చేస్తున్నట్లు ప్రకటించిన గంటల వ్యవధిలోనే వైదొలిగిన మనోజ్ జరాంగే




**మహారాష్ట్ర (క్రైమ్ మిర్రర్):** మహారాష్ట్రలో అసెంబ్లీ ఎన్నికల వేడి మొదలైంది. పలు పార్టీలు గెలుపే లక్ష్యంగా ప్రచారంలో దూసుకుపోతున్నారు. అయితే, ఈ ఎన్నికల్లో పోటీ విషయమై మరాఠా రిజర్వేషన్ కోసం పోరాడుతున్న మనోజ్ జరాంగే పాటిల్ యూటర్న్ తీసుకున్నారు. 'మహా' ఎన్నికల నుంచి వైదొలిగారు. కాగా, నవంబర్ 20న జరగనున్న మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో తమ అభ్యర్థులు పోటీ చేస్తారని మనోజ్ జరాంగే ఆదివారం ప్రకటించిన విషయం తెలిసిందే. తన పార్టీ తరపున ఏడుగురు అభ్యర్థులను పోటీ చేయించాలని నిర్ణయించినట్లు చెప్పారు. అదేవిధంగా మరో ఆరు నియోజకవర్గాల్లో అధికార పార్టీ కూటమి అభ్యర్థుల ఓటమే లక్ష్యంగా ప్రచారం చేయనున్నట్లు తెలిపారు. మరో 2 నియోజకవర్గాల్లో ఇతర పార్టీలకు మద్దతు ప్రకటించారు. ఈ మేరకు ఆదివారం ఓ ప్రకటన విడుదల చేశారు. అయితే, గంటల వ్యవధిలోనే యూటర్న్ తీసుకున్నారు. మహారాష్ట్ర ఎన్నికల నుంచి వైదొలిగారు. 'ఒకే కులం బలంతో ఎన్నికల్లో పోటీ చేసి గెలవడం అసాధ్యం. మనం రాజకీయాల్లోకి కొత్త. అభ్యర్థిని నిలబెట్టి ఓడిపోతే ఆ కులానికి అవమానం. అందుకే మరాఠా అభ్యర్థులందరినీ అభ్యర్థిస్తున్నాను.. తమ నామినేషన్లను ఉపసంహరించుకోండి' అని అన్నారు. మరాఠాలకు న్యాయం చేయని వారిపై మాత్రమే పోరాటం కొనసాగిస్తామని పేర్కొన్నారు. కాగా, విద్యాసంస్థలు, ఉద్యోగాల్లో మరాఠా వర్గానికి రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు ఉధృతంగా సాగిన విషయం తెలిసిందే. ఈ ఆందోళనలకు సామాజిక కార్యకర్త అయిన మనోజ్ జరాంగే నేతృత్వం వహించారు. గతేడాది నుంచి ఏకంగా ఆరుసార్లు నిరాహార దీక్షకు దిగారు. అప్పటి నుంచి ఆయన పేరు నిత్యం హెడ్‌లైన్స్‌లో నిలుస్తోంది. ఈ దీక్షతో దిగివచ్చిన రాష్ట్ర ప్రభుత్వం ఆయనతో చర్చలు కూడా జరిపింది. జరాంగే ఉద్యమం కారణంగా ఇటీవలే జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో 'మహాయతి' కూటమికి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. దీంతో తాజా అసెంబ్లీ ఎన్నికల వేళ ఆయన మద్దతు కోసం వివిధ పార్టీలు క్యూ కట్టాయి. ఈ క్రమంలో ఆయన అనూహ్య నిర్ణయం తీసుకోవడం గమనార్హం. ఇక 288 మంది సభ్యులున్న మహారాష్ట్ర అసెంబ్లీకి ఒకే విడతలో ఎన్నికలు జరగనున్నాయి.

# తీరు మార్చుకుంటే మంచిది

### మంత్రులకు వార్నింగ్ ఇస్తున్న ఏపీ సీఎం

### పార్టీ నేతలు క్రమశిక్షణలో ఉండాలని సూచనలు



**అమరావతి, , (క్రైమ్ మిర్రర్):** ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు శాయశక్తులా శ్రమిస్తున్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చేందుకు కృషి చేస్తున్నారు. తాను పరుగులు పెట్టడంతో పాటు ఎమ్మెల్యేలను, మంత్రులను కూడా పరుగులు పెట్టిస్తున్నారు. అలాగే తప్పు చేసిన నాయకుల పట్ల కూడా సీఎం సీరియస్‌గా ఉంటున్నారు. స్వంత పార్టీ నేతలను కూడా క్రమశిక్షణలో ఉండాలని.. ఎలాంటి తప్పు చేయకూడదని గట్టిగానే చెబుతున్నారు. ప్రజలకు సేవ చేయడమే తమ ప్రథమ కర్తవ్యం అని నేతలకు నిర్దేశిస్తున్నారు. తప్పు చేస్తే ఎవరైనా సరే చర్యలు తప్పవని హెచ్చరించారు కూడా. తన మన అనే తేడా లేకుండా సొంత పార్టీ నేతలకు కూడా వార్నింగ్‌లు ఇస్తున్నారు సీఎం. నేతల తీరుతో పార్టీకి ఇబ్బందులు ఎదురైనప్పుడల్లా సీఎం అలర్ట్‌గా ఉంటూ.. పార్టీ ఎమ్మెల్యేలకు, నేతలకు స్వీట్ వార్నింగ్స్ ఇస్తూనే.. హద్దులు దాటుతున్న వారిని ప్రత్యేకంగా పిలిపించి మరీ హెచ్చరిస్తున్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. తాజాగా ఓ మంత్రికి కూడా గట్టిగా క్లాస్ తీసుకున్నారు సీఎం. ఇంతకీ ఎవరా మంత్రి.. ఎందుకు సీఎం క్లాస్ పీకారో ఇప్పుడు తెలుసుకుందాం. మంత్రి వాసంశెట్టి సుభాష్‌కు క్లాస్ తీసుకున్నారు ముఖ్యమంత్రి చంద్రబాబు. టీడీపీ సభ్యత్వ నమోదుకు సంబంధించి మంత్రికి సీఎం గట్టిగానే క్లాస్ తీసుకున్నట్లు తెలుస్తోంది. సభ్యత్వ నమోదులో వెనుకబడి ఉన్నారని.. వేరే రాష్ట్రం నుంచి వచ్చినా ఎమ్మెల్యేను, మంత్రిని చేశానని.. రాజకీయాలపై సీరియస్‌నెస్ లేకపోతే ఎలా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా మిమ్మల్ని మీరు నిరూపించుకోకపోతే ప్రత్యామ్నాయం చూసుకోవాల్సి వస్తుందంటూ మినిస్టర్‌కు ముఖ్యమంత్రి వార్నింగ్ ఇచ్చారు. "సభ్యత్వ నమోదులో అందరికంటే వెనుకబడి ఉన్నావు. రాజకీయాలపై నీకు సీరియస్ తనం రాలేదు. ఫస్ట్ టైం ఎమ్మెల్యేవి, ఫస్ట్ టైం మంత్రివి సభ్యత్వ నమోదులో ఎక్కడున్నావో చూసుకున్నావా. 29% శాతం మాత్రమే సభ్యత్వం నమోదు అయింది. 9000 గాను 2630 మాత్రమే చేశారు. ఫస్ట్ టైం వచ్చావు నీకు పార్టీ చాలా గౌరవించింది. వేరే రాష్ట్రం నుంచి వచ్చిన నీకు ఎమ్మెల్యే ఇచ్చి మంత్రిని చేశాం. నీకు పట్టుదల లేకపోతే ఎలా . సీరియస్‌గా తీసుకోవాలి. నా బాధ్యత నేను చేస్తున్న మీ వాయిస్ మీరు చేయాలి.




## జమ్ము కశ్మీర్ అసెంబ్లీ స్పీకర్‌గా అబ్దుల్ రహీమ్ రాథర్

ఇటీవలే జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో జమ్ము కశ్మీర్‌లో నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీ విజయం సాధించిన విషయం తెలిసిందే. దాదాపు పదేళ్ల తర్వాత జరిగిన ఎన్నికల్లో ఎన్‌సీ పార్టీ భారీ విజయం నమోదు చేసింది. ఈ నేపథ్యంలో ఒమర్ అబ్దుల్లా నేతృత్వంలో కొత్త ప్రభుత్వం కూడా కొలువుదీరింది. ఈ క్రమంలోనే దాదాపు ఆరేళ్ల తర్వాత తొలిసారిగా జమ్ము కశ్మీర్ అసెంబ్లీ సమావేశాలు నేడు ప్రారంభమయ్యాయి. ఐదు రోజుల పాటు ఈ సమావేశాలు కొనసాగనున్నాయి. తొలి రోజు అసెంబ్లీ స్పీకర్‌ను ఎన్నుకున్నారు. జమ్ము కశ్మీర్ అసెంబ్లీ స్పీకర్‌గా నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీ ఎమ్మెల్యే అబ్దుల్ రహీమ్ రాథర్ ఎన్నికయ్యారు. సీఎం ఒమర్ అబ్దుల్లా సమక్షంలో ప్రొటెం స్పీకర్ ముబారక్ గుల్.. అసెంబ్లీ స్పీకర్‌గా అబ్దుల్ రహీమ్ పేరును ప్రతిపాదించారు. కాగా, అబ్దుల్ రహీమ్ రాథర్ ఏడుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ప్రస్తుతం బుద్గాం జిల్లాలోని చరార్-ఇ-షరీఫ్ అసెంబ్లీ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. నేడు తొలిరోజు సభను ఉద్దేశించి లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా ప్రసంగించనున్నారు.

# విద్యుదాఘాతంతో నలుగురు యువకులు మృతి

**తూర్పుగోదావరి, (క్రైమ్ మిర్రర్):** ఆంధ్రప్రదేశ్‌లోని తూర్పుగోదావరి జిల్లా ఉండ్రాజవరం మండలంలో విషాదం చోటుచేసుకుంది. మండలంలోని తాడిపర్రులో విద్యుదాఘాతంతో నలుగురు యువకులు మృతిచెందారు. మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. తాడిపర్రులో ఏర్పాటు చేసిన పాపన్న గౌడ్ విగ్రహాన్ని సినీ నటుడు సుమన్ ఆవిష్కరించనున్నారు. ఈ నేపథ్యంలో సోమవారం ఉదయం గ్రామానికి చెందిన బొల్లా వీర్రాజు, పామర్తి నాగేంద్ర, మారిశెట్టి మణికంఠ, కాసగాని కృష్ణ ఫ్లెక్సీలు కడుతుండగా కరెంట్ కొట్టింది. దీంతో వారు అక్కడికక్కడే మరణించారు. మరో యువకుడు కోమటి అనంరావు తీవ్రంగా పడ్డాడు. దీంతో అతడిని చికిత్స నిమిత్తం తణుకు ఏరియా దవాఖానకు తరలించారు. మృతుల కుటుంబాలకు మంత్రి గొట్టిపాటి రవికుమార్ సానుభూతి ప్రకటించారు. వారిని అన్నివిధాలా ఆదుకుంటామని తెలిపారు. కాగా, ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

**నలుగురు మృతిపై సీఎం చంద్రబాబు సంతాపం**

తూర్పుగోదావరి జిల్లాలో విద్యుదాఘాతంతో నలుగురు మృతి చెందిన ఘటనపై సీఎం చంద్రబాబు నాయుడు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఉండ్రాజవరం మండలం తాడిపర్రులో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ సందర్భంగా ఫ్లెక్సీ కడుతూ వీర్రాజు, నాగేంద్ర, మణికంఠ, కృష్ణ అనే నలుగురు మృతి చెందడంపై సీఎం ఆవేదన చెందారు. ఈ ఘటనలో మరో వ్యక్తి తీవ్రంగా గాయపడటం బాధాకరమన్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు. మృతుల కుటుంబాలకు చంద్రబాబు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం తరపున రూ.5 లక్షల చొప్పున పరిహారం ప్రకటించారు. క్షతగాత్రులకు మెరుగైన చికిత్స అందించాలంటూ సంబంధిత అధికారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలు జారీ చేశారు.


**ప్రభుత్వం అండగా ఉంటుంది:** వాసంశెట్టి కోనసీమ జిల్లా: విద్యుదాఘాతంతో నలుగురు మృతి చెందిన ఘటనపై రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తూర్పుగోదావరి జిల్లా ఉండ్రాజవరం మండలం తాడిపర్రులో విద్యుదాఘాతంతో నలుగురు మృతి అత్యంత బాధాకరమన్నారు. పాపన్నగౌడ్ విగ్రహావిష్కరణ సందర్భంగా ఫ్లెక్సీలు కడుతుండగా ప్రమాదం చోటు చేసుకున్న ప్రమాదం కలచి వేసిందన్నారు. ప్రమాదంలో మరణించిన వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నానని.. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. ప్రమాద ఘటనపై విచారణ జరిపించి వారి కుటుంబాలకు అండగా నిలుస్తామని మంత్రి వాసంశెట్టి సుభాష్ హామీ ఇచ్చారు.

తూర్పుగోదావరి జిల్లా ఉండ్రాజవరం మండలం తాడిపర్రు ఘటనపై జిల్లా ఇంచార్జ్ మంత్రి నిమ్మల దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. విద్యుదాఘాత మృతుల కుటుంబాలకు సానుభూతి ప్రకటించారు. మృతుల కుటుంబాలను అన్నివిధాలా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను మంత్రి నిమ్మల రామానాయుడు ఆదేశించారు.



# ఐ యామ్ లెజెండ్

బాలీవుడ్ స్టార్ హీరో హృతిక్ రోషన్ ప్రస్తుతం 'వార్ 2' సినిమాతో బిజీగా ఉన్నారు. ఈ చిత్రంలో టాలీవుడ్ హీరో ఎన్టీఆర్ మరో లీడ్ రోల్‌లో నటిస్తున్నారు. అయాన్ ముఖర్జీ దర్శకత్వంలో రూపొందుతున్న 'వార్ 2' చిత్రం 2025 ఆగస్టు 15న విడుదల కానుంది. కాగా 'వార్ 2' చిత్రం తర్వాత హృతిక్ రోషన్ 'క్రిష్ 4' సినిమా చేస్తారనే మాట కొన్నిరోజులుగా బాలీవుడ్‌లో వినిపిస్తోంది. అయితే హాలీవుడ్ బ్లాక్‌బస్టర్ ఫిల్మ్ 'ఐ యామ్ లెజెండ్' (2007) రీమేక్ హక్కులను హృతిక్ రోషన్ దక్కించుకున్నారని బీటౌన్ సమాచారం. దీంతో ఈ సినిమా హిందీ రీమేక్‌లో హృతిక్ తొలుత నటిస్తారని, ఇప్పటికే ఈ సినిమా ప్రీ ప్రొడక్షన్ పనులు మొదలయ్యాయని టాక్.



# మైసూర్‌లో రామ్‌చరణ్,జాన్వీకపూర్ ప్రయాణం

హీరో రామ్‌చరణ్ ఓ వైపు శంకర్ దర్శకత్వంలో 'గేమ్ ఛేంజర్' అనే పాన్ ఇండియా మూవీ చేస్తున్నారు. మరోవైపు బుచ్చిబాబు సానా దర్శకత్వం వహిస్తున్న 'ఆర్‌సీ 16'(వర్కింగ్ టైటిల్) చిత్రం షూటింగ్‌లో పాల్గొనేందుకు ఈ నెలలో మైసూర్ వెళ్లనున్నారాయన. తొలి చిత్రం 'ఉప్పెన' తో బ్లాక్‌బస్టర్ అందుకున్న బుచ్చిబాబు సానా ద్వితీయ చిత్రాన్ని రామ్‌చరణ్‌తో చేసే అవకాశం అందుకున్న సంగతి తెలిసిందే. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పణలో వృద్ధి సినిమాస్‌పై వెంకట సతీష్ కిలారు 'ఆర్‌సీ 16' ని పాన్ ఇండియా స్థాయిలో నిర్మిస్తున్నారు.

ఈ మూవీలో జాన్వీకపూర్ హీరోయిన్‌గా నటిస్తుండగా, కన్నడ స్టార్ హీరోల్లో ఒకరైన శివ రాజ్‌కుమార్ పవర్‌ఫుల్ రోల్ పోషించనున్నారు. కాగా ఈ సినిమా తొలి షెడ్యూల్ ఈ నెల 22 నుంచి కర్నాటక రాష్ట్రంలోని మైసూర్‌లో మొదలవుతుందని సమాచారం. రామ్ చరణ్‌తో పాటు ముఖ్య తారాగణంపై సన్నివేశాలను చిత్రీకరించనున్నారట బుచ్చిబాబు. అక్కడ నాన్‌స్టాప్‌గా 15 రోజుల పాటు షూటింగ్ జరుపుతారని తెలుస్తోంది. ఈ చిత్రానికి ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నారు.



# అందులో నిజం లేదు!

"జుడ్వా 2', 'డంకీ' వంటి క్రేజీ ప్రాజెక్టుల్లో నటించినందుకు పెద్ద మొత్తంలో నేను పారితోషికం అందుకున్నానని చాలామంది భావిస్తున్నారు. అందులో ఎలాంటి నిజం లేదు" అంటున్నారు హీరోయిన్ తాప్సీ. బాలీవుడ్‌లోని స్టార్ హీరోయిన్లలో తాప్సీ ఒకరు. ఓ వైపు హీరోలకి జోడీగా వాణిజ్య చిత్రాల్లో నటిస్తూనే మరోవైపు లేడీ ఓరియంటెడ్ చిత్రాలు చేస్తూ దూసుకెళుతున్నారు ఈ బ్యూటీ. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న తాప్సీ హీరో, హీరోయిన్ల మధ్య పారితోషికం వ్యత్యాసంపై స్పందించారు. "వైవిధ్యమైన సినిమాలతో ప్రేక్షకులను అలరించాలని ఆలోచిస్తాను. పారితోషికం విషయంలో నటీనటుల మధ్య వ్యత్యాసం ఉంటుందని అందరికీ తెలుసు.'జుడ్వా 2', 'డంకీ' సినిమాలకు నేను భారీగా పారితోషికం అందుకున్నానని పలువురు భావిస్తున్నారు. అందులో ఏ మాత్రం నిజం లేదు. స్టార్ హీరోల సినిమాల్లో నటిస్తున్నప్పుడు కొందరు నిర్మాతలు ఏదో మాపై దయ చూపుతున్నట్లు వ్యవహరిస్తారు. మా సినిమాలో పెద్ద హీరో ఉన్నాడు. వేరే వాళ్లను ఎంచుకోవాల్సిన అవసరం ఏముంది? అన్నట్లు వారి ప్రవర్తన ఉంటుంది.. మరికొంతమంది 'మేము మంచి ప్రాజెక్టులు ఇచ్చి మీ కెరీర్ ఉన్నతి కోసం సాయం చేస్తున్నాం.. డబ్బుదేముంది' అన్నట్లు మాట్లాడతారు. ఇలాంటి మాటలపై నేను ప్రతిరోజూ పోరాటం చేస్తున్నాను. పెద్ద ప్రొడక్షన్స్‌లో హీరోయిన్ల పాత్రలపై చిన్నచూపు ఉంటుంది" అని చెప్పారు. ప్రస్తుతం ఈ వ్యాఖ్యలు బాలీవుడ్‌లో వైరల్‌గా మారాయి.

# లేడీ కిల్లర్‌గా జ్యోతి పూర్వాజ్



జ్యోతి పూర్వాజ్ ప్రధాన పాత్రలో రూపొందుతోన్న యాక్షన్ థ్రిల్లర్ 'కిల్లర్'. పూర్వాజ్ కీలక పాత్ర పోషిస్తూ, స్వీయదర్శకత్వంలో ప్రజయ్ కామత్, ఎ.పద్మనాభరెడ్డిలతో కలిసి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ప్రస్తుతం ఈ చిత్రం నిర్మాణ దశలో ఉంది. ప్రమోషన్‌లో భాగంగా ఆదివారం ఈ సినిమాలోని జ్యోతి పూర్వాజ్ పాత్రను పరిచయం చేస్తూ మోషన్ పోస్టర్‌ని మేకర్స్ విడుదల చేశారు. ఓ చేత్తో గొడ్డలి పట్టుకొని, మరో వైపు కూరగాయల సంచిని భుజాన తగిలించుకొని సీరియస్‌గా చూస్తున్న జ్యోతి పూర్వాజ్‌ని ఈ ఫస్ట్‌లుక్‌లో చూడొచ్చు. వెనుక అద్దంలో జ్యోతి పూర్వాజ్ ప్రతిబింబానికి బదులుగా గొడ్డలి పట్టుకున్న ఉమెన్ రోబో కనిపిస్తుండటం ఈ పోస్టర్‌లో విశేషం. యాక్షన్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతున్న ఈ చిత్రానికి కెమెరా: జగదీశ్ బొమ్మిశెట్టి, సంగీతం: అషీర్ ల్యూక్, సుమన్ జీవరత్నం, నిర్మాణం: థింక్ సినిమా, మెర్జ్ ఎక్స్ఆర్, ఏయు అండ్ ఐ.

# మేడమ్‌ని జాగ్రత్తగా చూసుకో !

ప్రముఖ దర్శకుడు రామ్‌గోపాల్ వర్మ మేనకోడలు శ్రావ్య వర్మ తెలుగు, తమిళ చిత్ర పరిశ్రమల్లో స్టార్ సెలబ్రిటీ స్టైలిస్ట్‌గా తనకంటూ గుర్తింపు పొందారు. అలాగే కీర్తి సురేష్ లీడ్ రోల్‌లో నటించిన 'గుడ్ లఖ్ సఖి' సినిమాకి సహ నిర్మాతగా వ్యవహరించారు. ప్రస్తుతం రష్మికా మందన్న లీడ్ రోల్ చేస్తున్న 'ది గర్ల్ ఫ్రెండ్' సినిమాకి కాస్ట్యూమ్ డిజైనర్‌గా పని చేస్తున్నారు. హీరో విజయ్ దేవరకొండ, హీరోయిన్లు రష్మికా మందన్న, వర్ష బొల్లమ్మ, శ్రావ్య వర్మల మధ్య మంచి స్నేహ బంధం ఉంది. కాగా బ్యాడ్మింటన్ స్టార్ ప్లేయర్ కిదాంబి శ్రీకాంత్‌తో శ్రావ్య త్వరలోనే పెళ్లిపీటలు ఎక్కబోతున్నారు. ఆగస్టు 10న వీరి నిశ్చితార్థం జరిగింది. ఈ సందర్భంగా ఇటీవల శ్రావ్య వర్మ ఇచ్చిన బ్యాచిలరేట్ పార్టీకి రష్మికా మందన్న, వర్ష బొల్లమ్మ హాజరై సందడి చేశారు. ఈ పార్టీకి సంబంధించిన ఫొటోని శ్రావ్య తన ఇన్‌స్టాగ్రామ్ వేదికగా షేర్ చేసి,'నా గర్ల్ గ్యాంగ్‌తో సింగిల్‌గా ఇదే నా లాస్ట్ వీకెండ్' అని పోస్ట్ చేశారు. దీనిపై రష్మిక స్పందిస్తూ..'శ్రావ్య వర్మ మేడమ్ పెళ్లి చేసుకోనున్నారు. శ్రీకాంత్ కిదాంబి.. ఇకపై తను నీది. ఆమెను చాలా జాగ్రత్తగా చూసుకో. ఓకే' అంటూ రిప్లై ఇస్తూ శ్రీకాంత్‌ని ట్యాగ్ చేశారు. ఇందుకు శ్రీకాంత్ స్పందిస్తూ 'మహారాణిలా చూసుకుంటా' అంటూ బదులిచ్చారు.



Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.